# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 251 | శనివారం 23 మార్చి 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# హస్తం గూటికి జీహెచ్ఎంసీ మేయర్?

- బీఆర్ఎస్‌కు మరో షాక్..
- దీపా దాస్ మున్షీతో జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి భేటీ!
- హైదరాబాద్ బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్
- ఇప్పటికే కాంగ్రెస్ లో చేరిన దానం నాగేందర్
- ఇటీవలే రేవంత్ రెడ్డిన కలిసిన విజయలక్ష్మి
- కేసీఆర్ సన్నిహితుడు కే కేశవరావు పార్టీని వీడేందుకు సిద్ధమైనట్లు సమాచారం.



హైదరాబాద్:

లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణలో రాజకీయం రసవత్తరంగా మారింది. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఆమె హస్తం గూటికి వెళ్తారా? అనే సస్పెన్స్ నెలకొంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ కీలక నేతలపై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తోంది. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తో పాటు పలువురు నేతలు కాంగ్రెస్ గూటికి చేరారు. మరికొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా పార్టీ మారబోతున్నారనే వార్త పొలిటికల్ సర్కిల్ లో వైరల్ అవుతోంది. తాజాగా... నగర మేయర్, బీఆర్ఎస్ పార్టీ కీలక నేత కె.కేశవరావు కుమార్తె గద్వాల్ విజయలక్ష్మి కాంగ్రెస్ లో చేరబోతున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. కొన్ని రోజుల క్రితమే సీఎం రేవంత్‌ను విజయలక్ష్మి కలిశారు. ఈ క్రమంలో -మిగతా3లో



# డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు

- హైదరాబాద్ శివారులో రూ. 9 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం
- స్థానికంగా డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు సమాచారం అందడంతో పీఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో అధికారులు సోదాలు
- ఇంటర్ పోల్ సహకారంతో బొల్లారంలో డ్రగ్స్ రాకెట్‌ను గుట్టురట్టు

## ఒడిశాలో నవీన్ పట్నాయక్ పార్టీతో పొత్తు



- అధికార బిజూ జనతాదళ్‌తో పొత్తు లేకుండానే.. రాష్ట్రంలో స్వతహాగా పోటీ
- ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీ ఒంటరిగానే బరిలోకి దిగనున్నట్లు రాష్ట్ర పార్టీ చీఫ్ మన్మోహన్ సమాల్ వెల్లడి
- 'గత 10 సంవత్సరాలుగా నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీ జాతీయ ప్రాముఖ్యత కలిగిన అనేక విషయాలలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి మద్దతు

# కేసీఆర్ గెలుపు వ్యూహం




- ఇద్దరు ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్
- మెదక్, నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్
- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- మెదక్ పార్లమెంట స్థానం నుంచి ఎమ్మెల్సీ, మాజీ ఐఏఎస్ అధికారి పి. వెంకట్రామిరెడ్డి పోటీ
- హైదరాబాద్, సికింద్రాబాద్, భువనగిరి, నల్గొండ ఎంపీ సీట్లకు గులాబీ పార్టీ ఇంకా అభ్యర్థులను ప్రకటించాలి

హైదరాబాద్

తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా గులాబీ జెండా పాతాల్సిందేనని భావిస్తున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వ్యూహ రచన చేస్తున్నారు. ఓ వైపు సిట్టింగ్ ఎంపీలు.. మరోవైపు ఎమ్మెల్యేలు, కీలక నేతలు కారు దిగి హస్తం, కాషాయ గూటికి వెళ్లిపోతున్న పరిస్థితి. దీంతో అభ్యర్థుల దొరక్క బీఆర్ఎస్ నానా తిప్పలు పడాల్సి వచ్చింది. దీంతో ఎమ్మెల్యేలుగా ఓడిన, మాజీ మంత్రులను.. ఇతర పార్టీల నుంచి వచ్చిన.. అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు ఆశించి భంగపడిన నేతలకు టికెట్లు ఇచ్చే పనిలో బీఆర్ఎస్ నిమగ్నమైంది. ఇప్పటికే పలువురు ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్.. తాజాగా మరో రెండు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి -మిగతా3లో

దానం నాగేందర్‌తో సహా పలువురు ఎమ్మెల్యేలకు

# హైకోర్టు నోటీసులు




- దానం నాగేందర్ ఎన్నికను రద్దు చేయాలంటూ ఆయన ప్రత్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ
- అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ ఓటర్లను ప్రలోభపెట్టారని ఆరోపణ
- వాదనలు విన్న హైకోర్టు.. వివరణ ఇవ్వాలంటూ దానం నాగేందర్‌కు నోటీసులు జారీ
- దానంతోపాటు పలువురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు జారీ

హైదరాబాద్

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తెలంగాణ హైకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. దానం నాగేందర్ ఎన్నికను రద్దు చేయాలంటూ ఆయన ప్రత్యర్థి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ ఓటర్లను ప్రలోభపెట్టారని పిటిషనర్ తరపున సుంకర నరేశ్ కోర్టుకు తెలిపారు. ఓటర్లకు డబ్బులు పంచడంతో పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. ఆయన సతీమణి పేరు మీద ఉన్న ఆస్తుల వివరాలను నామినేషన్ పత్రాల్లో -మిగతా3లో



## ఈ అరెస్ట్ ప్రజాస్వామ్యంపై దాడి

- అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌పై తీవ్రంగా స్పందించిన బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ
- బీజేపీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మమతా బెనర్జీ
- ప్రతిపక్షంలోని వారిని లక్ష్యంగా చేసుకుంటున్నారన్న మమతా బెనర్జీ

# బోసిపోతున్న సచివాలయం

- వర్క్ ఫ్రమ్ హోమ్‌లో సీఎం.. మంత్రులు
- లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో ఎవ్వరు రాని వైనం
- పీసీసీ అధ్యక్షుడు కూడా అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల కోడ్ నేపథ్యంలో దూరంగా ఉండాలని నిర్ణయం
- మంత్రులు తమ తమ జిల్లాల్లో ఎన్నికల ప్రచారంలో బిజీ



హైదరాబాద్

నిత్యం సందర్శకులతో కలకలలాడే సచివాయలం ఒక్కసారిగా బోసిపోయింది. లోక్‌సభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నుంచి షెడ్యూల్ వెలువరించడంతో ముఖ్యమంత్రితో సహా మంత్రులు ఎవ్వరూ సచివాలయానికి రావడం లేదు. దాంతో సందర్శకుల సంఖ్య గణనీయవంగా తగ్గిపోయింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సాధారణ ప్రజలను కూడా నిర్ణీత వేళల్లో సచివాలయంలోనికి అనుమతిస్తున్నారు. పీసీసీ అధ్యక్షుడు కూడా అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల కోడ్ నేపథ్యంలో సచివాలయానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత -మిగతా3లో

# ఒడిశాలో నవీన్ పట్నాయక్ పార్టీతో పొత్తు

**భువనేశ్వర్:** వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఒడిశా రాష్ట్రంలో ఒంటరిగానే పోటీ చేసేందుకు బీజేపీ సిద్ధమైంది. అధికార బిజూ జనతాదళ్‌తో పొత్తు లేకుండానే.. రాష్ట్రంలో స్వతహాగా పోటీ చేయనున్నట్లు బీజేపీ శుక్రవారం ప్రకటించింది. ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీ ఒంటరిగానే బరిలోకి దిగనున్నట్లు రాష్ట్ర పార్టీ చీఫ్ మన్మోహన్ సమాల్ వెల్లడించారు. 'గత 10 సంవత్సరాలుగా నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీ జాతీయ ప్రాముఖ్యత కలిగిన అనేక విషయాలలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తోంది. ఇందుకు మేము ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. కానే నేడు కేం?ద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలు ఒడిశాలో సామాన్యులకు చేరడం లేదు. దీని కారణంగా రాష్ట్ర ప్రజలు కేంద్ర ప్రయోజనాలను పొందడం లేదు. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో ఒడిశాలో బీజేడీ పొత్తు పెట్టుకోకూడదని బీజేపీ నిర్ణయించింది. 'ఒడిశాలో 21 లోక్‌సభ, 147 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ ఒంట రిగా పోరాడబోతుంది. ప్రధాని మోదీ నాయకత్వంలో నాలు



గున్నర కోట్ల ఒడిశా ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు బీజేపీ సిద్ధమైంది' అని సమాల్ ట్విటర్‌లో పేర్కొన్నారు. కాగా పట్నాయక్ పార్టీతో పొత్తు బీజేపీ ప్రయోజనాలకు విరుద్ధమని ఒడిశా రాష్ట్ర నేతలు ఢిల్లీలో పార్టీ పెద్దలతో సమావేశమైన అనంతరం ఈ పరిణామం చోటుచేసుకుంది. కాగా ఒడిశాలో లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికలకు ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బీజేడీతో బీజేపీ పొత్తు పెట్టుకోబోతుందంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. పాత మిత్రులు ఒక్కటయ్యారని, 11 సంవత్సరాల తర్వాత బీజేడీ, బీజేపీ మళ్లీ లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీచేయబోతున్నాయంటూ ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలోని 21 లోక్‌సభ స్థానాల్లో బీజేడీ 13, బీజేపీ 8 చోట్ల పోటీ చేసే అవకాశం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో పొత్తుపై బీజేపీ తాజాగా క్లారిటీ ఇచ్చింది. ఒంటరిగానే పోటీకి దిగనున్నట్లు స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా రాష్ట్రంలో బీజేడీ, బీజేపీలు మొదటిసారిగా 1998 ఎన్నికల్లో కలిసి పోటీచేశారు. 11 ఏళ్ల కొనసాగిన ఇరు పార్టీల స్నేహానికి బ్రేక్ పడింది. 2009 ఎన్నికలలో బీజేపీ అధిష్ఠానం ఒటరిగా పోటీచేసింది. దీంతో ఎన్డీఏ నుంచి బీజేడీ బయటకు వచ్చేసింది.. అయినప్పటికీ కేంద్రంలోని ప్రధాని మోదీ ప్రభుత్వానికి గత పదేళ్లుగా బీజేపీ మద్దతు తెలుపుతూనే ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో బీజేపీకి 8 మంది ఎంపీలు, 23 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.

# కేజ్రీవాల్ ఈడీ కస్టడీపై తీర్పు రిజర్వ్

ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ 10 రోజుల కస్టడీని కోరుతూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పును రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు రిజర్వ్ చేసింది. కాసేపట్లో కస్టడీ పిటిషన్‌పై తీర్పు వెల్లడిస్తామని కోర్టు తెలిపింది. ఢిల్లీ మద్యం కేసులో ఈడీ అధికారులు నిన్న కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు. ఈ రోజు మధ్యాహ్నం ఆయనను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. అరెస్టుకు దారి తీసిన పరిణామాలను... చట్టంలోని నిబంధనలను కోర్టుకు తెలిపారు. ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీవాల్ ప్రధాన సూత్రధారి అని కోర్టుకు తెలిపారు. ఆయన కనుసన్నల్లోనే మద్యం కొత్త విధానం రూపకల్పన జరిగినట్లు చెప్పారు. దీనికి సంబంధించి మనీష్ సిసోడియా ఎప్పుడూ కేజ్రీవాల్‌తో సంప్రదింపుల్లో ఉన్నట్లు చెప్పారు.

కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. కేజ్రీవాల్ కస్టోడియల్ ఇంటరాగేషన్ అవసరం లేదని కోర్టుకు తెలిపారు. సిట్టింగ్ ముఖ్యమంత్రి, మంత్రులను ఈడీ అరెస్ట్ చేసిందన్నారు.



కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఈడీ వద్ద ఆధారాలు ఉంటే ఇక కస్టడీకి ఎందుకు అని ప్రశ్నించారు. ఈ కేసులో అప్రూవర్లుగా మారిన వారిని నమ్మవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. ఇరువైపుల వాదనలు విన్న కోర్టు తీర్పుని రిజర్వ్ చేసింది.

**28 పేజీల రిమాండ్ రిపోర్టు**

స్పెషల్ సీబీఐ కోర్టు జడ్జి కావేరి బవేజా ఎదుట కేజ్రీవాల్‌ను హాజరుపర్చిన ఈడీ 28 పేజీల రిమాండ్ రిపోర్టును కోర్టుకు అందజేసిన ఈడీ 10 రోజుల పాటు కస్టడీకి అప్పగించాలని కోరిన ఈడీ ఈడీ తరఫున విచారణకు హాజరైన జోహెబ్ హుస్సేన్, అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కేజ్రీవాల్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ రాత్రి గం. 9.05కు కేజ్రీవాల్‌ను అరెస్టు చేశాం: రాజు 24 గంటల లోపే కేజ్రీవాల్‌ను కోర్టులో ప్రవేశపెట్టాం. మాకు 10 రోజుల కస్టడీకి అప్పగించండి: రాజు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం కేజ్రీవాల్‌ను అరెస్టు చేశాం: రాజు అరెస్టుపై ఆయన బంధువులకు సమాచారం అందించాం: రాజు రిమాండ్ అప్లికేషన్ కాపీని ఆయనకు అందజేశాం. అరెస్టు కారణాలను తెలిపే డాక్యుమెంట్లు కూడా ఇచ్చాం: రాజు

**లిక్కర్ కేసు: ఢిల్లీ కోర్టులో సీఎం కేజ్రీవాల్**

ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పదిరోజుల కస్టడీ కోరనున్న ఈడీ కేజ్రీవాల్ తరఫున న్యాయవాదులు అభిషేక్ సింఘ్వీ ,రమేష్ గుప్తా, విక్రమ్ చౌదరి వాదనలు ఈడీ తరఫున వాదనలు వినిపించనున్న న్యాయవాది జోయబ్ హుస్సేన్

# మా ఊరికి రావద్దు.. అన్ని ఓట్లూ నోటాకు వేసేస్తాం'

ఎన్నికల ప్రచారం ఎక్కడికక్కడే ఊపందుకుంటోంది కానీ కేరళ రాష్ట్రం కన్నూర్‌లోని నడువిల్ గ్రామ వాసులు మాత్రం ప్రచారానికి నో చెబుతున్నారు. కారణం అధ్వాన్నమైన రోడ్లు. మెరుగైన రోడ్లు వేయనందుకు నిరసనగా తమ గ్రామంలో ఎలాంటి ఎన్నికల ప్రచారానికి అనుమతించబోమని ఆ గ్రామస్తులు ప్రకటించారు. తమ ప్రాంతానికి ఓట్లు అడగడానికి అభ్యర్థులెవరూ రాకూడదంటూ వివిధ చోట్ల ఫ్లెక్స్ బోర్డులు ఏర్పాటు చేశారు. నడువిల్లి పంచాయతీ పరిధిలోని 9, 10, 11, 12 వార్డుల్లోని నాలుగు ప్రధాన రహదారులు అధ్వానంగా మారాయి. రోడ్ల మరమ్మతులకు ఎన్నిసార్లు విన్నవించినా ఏ రాజకీయ పార్టీ కూడా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. రోడ్డుపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్లు అధ్వానంగా




ఉండటంతో అత్యవసర పరిస్థితుల్లో తమ గ్రామానికి డ్రైవర్లు ఎవరూ రావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహిస్తున్నారు. "ఎన్నో ఏళ్లుగా ఈ బూటకపు వాగ్దానాలు వింటూనే ఉన్నాం. వారి మాటలను ఇకపై విశ్వసించం. ప్రజాప్రతినిధులు, అధికారులు రాతపూర్వక హామీ ఇస్తేనే ఈ ఎన్నికల్లో పాల్గొంటాం. లేకపోతే అన్ని ఓట్లు నోటా వేసేస్తాం" అని నడువిల్లి గ్రామస్తులు తెగేసి చెప్పేస్తున్నారు. కాగా ఇటీవలే రెండు రోడ్లకు నిధులు కేటాయించామని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో పనులు చేపడతామని పంచాయతీ అధికారులు చెబుతున్నారు

# ఢిల్లీ హైకోర్టులో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ:** ఢిల్లీ హైకోర్టులో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. తమ అకౌంట్లను ఆదాయపు పన్నుశాఖ ఫ్రీజ్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఆ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌లను హైకోర్టు కొట్టివేసింది. కాగా లోక్ సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్యాంక్ అకౌంట్లను ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఐటీ చర్యలను ఢిల్లీ హైకోర్టులో కాంగ్రెస్ సవాల్ చేసింది. 2014-15, 2015-16, 2016-17 సంవత్సరాల్లో వరుసగా మూడు సంవత్సరాలుగా ఐటీ అధికారులు తమపై ప్రారంభించిన టాక్స్ రీఅసెస్మెంట్ ప్రొసీడింగ్స్‌లకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఈ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్‌లు యశ్వంత్ వర్మ, పురుషేంద్ర కుమార్ కౌరవల్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. కాంగ్రెస్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. వాదనల అనంతరం ఈ కేసులో టాక్స్ అథారిటీ ఎలాంటి చట్టబద్దమైన నిబంధనల్ని ఉల్లంఘించలేదని.. పార్టీ ఎగ్గొ ఆదాయం రూ. 520 కోట్ల కంటే ఎక్కువగా ఉందని కోర్టు పేర్కొంది. కాంగ్రెస్



రిట్ పిటిషన్లను కొట్టివేస్తున్నామని తెలిపింది. అయితే తొలుత ఈ పిటిషన్లపై మార్చి 20న హైకోర్టు తన నిర్ణయాన్ని రిజర్వ్ చేసి నేడు తీర్పు వెల్లడించింది. ఇక ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అకౌంట్‌లో ఉన్న రూ. 105 కోట్లను ఐటీ శాఖ ఫ్రీజ్ చేసింది. దీంతో లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందులు తప్పడం లేదు. కాగా అంతకుముందు ఐటీ శాఖ సీజ్ చేసిన రూ.105 కోట్లను రిలీజ్ చేయాలంటూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టేవేసిన విషయం తెలిసిందే. 2018-19 అసెస్‌మెంట్ ఇయర్‌కు సంబంధించి రూ.102 కోట్ల బకాయి పన్నును రికవరీ చేయాలని ఐటీ శాఖ కాంగ్రెస్‌కు నోటీసులు జారీ చేసింది. అయితే దీనిపై స్టే విధించాలని హస్తం పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ (%×ూూ%) నోటీసుపై జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తూ.. స్టే కోరుతూ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఇక తమ ఖాతాలను ఫ్రీజ్ చేయడం ప్రజాస్వామ్య వ్యతిరేకమని కాంగ్రెస్ అగ్రనేతలు మండిపడుతున్నారు. దేశంలో ప్రజాస్వామ్యం అబద్దంగా మారిందని ఆరోపిన్నారు. ఎన్నికల్లో పోరాడకుంటా తమను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడుతున్నారు. ఈసీకి ఫిర్యాదు చేసినా ఎలాటి చర్యలు లేకపోవడంతో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. కానీ న్యాయస్థానంలోనూ కాంగ్రెస్‌కు నిరాశే ఎదురైంది.

# అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రాణహాని.. ఆప్ మంత్రి సంచలన వ్యాఖ్యలు

**ఢిల్లీ :** ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రాణ హాని ఉందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, కేబినెట్ మంత్రి సౌరబ్ భరద్వాజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేసిన కేజ్రీవాల్‌కు ప్రాణహాని ఉందని పదే పదే చెబుతున్నారని భరద్వాజ్ అన్నారు. కేజ్రీవాల్ అరెస్ట్ నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భరద్వాజ్ మాట్లాడారు. ఎక్సైజ్ పాలసీ కేసులో అరెస్టైన తర్వాత ఓ ఫార్మా కంపెనీ డైరెక్టర్ ఎలక్టోరల్ బాండ్ల రూపంలో రూ.25 కోట్లను బీజేపీకి అందించారని ఆరోపణలు చేశారు. అంతేకాదు ఈడీ అరెస్ట్‌తో అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రాణాలకు ముప్పు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్ కేంద్రంగా ఫార్మా కంపెనీ నిర్వహించే ఓ సంస్థ డైరెక్టర్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. సదరు కంపెనీ ఫార్మా కంపెనీ 2022 నవంబర్‌లో బీజేపీకి రూ.25 కోట్ల ఎలక్టోరల్ బాండ్లను చెల్లించిందని' ఆయన ఆరోపించారు. తమ ఆమ్ ఆద్మీ పార్టీ, కేజ్రీవాల్‌పై అభియోగాలు మోపినట్లుగా సంబంధిత కేసులపై ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన తీరు అమానవీయమ?న్న భరద్వాజ్.. ఢిల్లీ సీఎం అరెస్ట్ తర్వాత ఆయన కుటుంబ సభ్యుల్ని కలిసేందుకు బంధువులకు, పార్టీ నేతలకు అనుమతి ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.




## బరిలో 'గోవిందా'.. అక్కడి నుంచే పోటీ?



లోక్‌సభ ఎన్నికలు దగ్గరకొస్తున్నకొద్దీ మహారాష్ట్రలో రోజుకో కొత్త అభ్యర్థి పేరు తెరమీదకు వస్తోంది. తాజాగా బాలీవుడ్ నటుడు గోవింద ముంబై నార్త్-వెస్ట్ స్థానం నుంచి శివసేన (ఏక్‌నాథ్ షిండే) టిక్కెట్‌పై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయవచ్చని ప్రచారం సాగుతోంది. నటుడు గోవిందా ఐదు రోజుల క్రితం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను కలిశారు. ఈసారి ముంబై వాయువ్య స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ గజానన్ కీర్తికర్‌కు టికెట్ ఇవ్వడానికి షిండే వర్గం సుముఖంగా లేదు. ఈ నేపథ్యంలో గోవిందా ఇక్కడి నుంచి పోటీ చేస్తారని భావిస్తున్నారు. 'హీరో నెం 1'గా ప్రసిద్ధి చెందిన గోవిందా అసలు పేరు గోవింద్ అర్జున్ అహూజా. 2004లో ఆయన కాంగ్రెస్ టిక్కెట్‌పై ఉత్తర ముంబై నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. మహారాష్ట్రలో మొత్తం 48 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో సీట్ల పంపకంపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి.

## మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన 'పొన్ముడి'



సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన మరుసటి రోజు తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి శుక్రవారం చెన్నైలోని రాజ్‌భవన్‌లో డీఎంకే ఎమ్మెల్యే కే పొన్ముడితో ప్రమాణం చేయించారు. పొన్ముడిని తిరిగి తన కేబినెట్‌లో చేర్చుకోవడంపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ చేసిన సిఫార్సును గవర్నర్ ఆమోదించారు. ప్రస్తుతం మంత్రి ఆర్‌ఎస్ రాజకన్నప్పన్ నిర్వహిస్తున్న సాంకేతిక విద్య, ఎలక్ట్రానిక్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ సహా ఉన్నత విద్య వంటి వాటిని పొన్ముడికి కేటాయించాలని స్టాలిన్ గవర్నర్‌కు సిఫార్సు చేశారు. పొన్ముడిని మంత్రిగా నియమించేందుకు నిరాకరిస్తూ వచ్చిన తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవికి సుప్రీంకోర్టు చీవాట్లు పెడుతూ.. 24 గంటల్లో ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. దీంతో ఈ రోజు గవర్నర్ పొన్ముడి చేత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పొన్ముడి గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించారు. పొన్ముడి ప్రమాణ స్వీకారోత్సవం తర్వాత, సీఎం స్టాలిన్ తన ఎక్స్ (ట్విటర్) ఖాతాలో సుప్రీంకోర్టు సకాలంలో జోక్యం చేసుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ ట్వీట్ చేశారు.

## ఈ అరెస్ట్ ప్రజాస్వామ్యంపై దాడి



ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేయడంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఆమె బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ అరెస్ట్ ప్రజాస్వామ్యంపై దాడి అని మండిపడ్డారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ఈ అరెస్టును ఖండించారు. ప్రతిపక్షంలో ఉన్న ముఖ్యమంత్రులను ఉద్దేశ్యపూర్వకంగా లక్ష్యంగా చేసుకొని అరెస్ట్ చేస్తున్నారని, ఇది చాలా దారుణమని విమర్శించారు. అదే సమయంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేస్తున్న నాయకులు ఎవరైనా బీజేపీలో ఉంటే మాత్రం వారికి శిక్షపడదని ఆరోపించారు. ముఖ్యంగా ఇతర పార్టీలో ఉన్నప్పుడు దర్యాప్తు సంస్థలు వెంటబడతాయని... బీజేపీలో చేరిన తర్వాత ఎలాంటి శిక్ష ఉండదన్నారు. ఇలాంటి వైఖరిని ప్రజాస్వామ్యంపై తీవ్రమైన దాడిగా మమతా బెనర్జీ పేర్కొన్నారు.

## అరెస్టు తర్వాత 'కేజ్రీవాల్' ఫస్ట్ రియాక్షన్ ఇదే..



ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ 'అరవింద్ కేజ్రీవాల్'ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం రాత్రి అరెస్టు చేసింది. కేజ్రీవాల్ అరెస్టును పార్టీ నేతలు మాత్రమే కాకుండా.. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ-శరద్చంద్ర పవార్, టీఎంసీ వంటి పార్టీలు ఖండిస్తున్నాయి. లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన కేజ్రీవాల్ మొదటిసారి స్పందిస్తూ.. నేను ఎక్కడ ఉన్నా దేశం కోసం పనిచేస్తానని "నా జీవితం జాతికి అంకితం" అని అన్నారు. కేజ్రీవాల్ అరెస్ట్.. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేయకుండా అడ్డుకునేందుకు జరిగిన రాజకీయ కుట్రగా ఆమ్ ఆద్మీ పార్టీ అభివర్ణించింది. కేజ్రీవాల్ అరెస్ట్ తర్వాత బీజేపీకి వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనకు పార్టీ పిలుపునిచ్చింది. నిరసనలో పాల్గొన్న ఢిల్లీ కేబినెట్ మంత్రులు అతిషి, సౌరభ్ భరద్వాజ్, తూర్పు ఢిల్లీ లోక్‌సభ అభ్యర్థి కుల్‌దీప్ కుమార్‌తో సహా పలువురు నేతలను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నిన్న అరెస్ట్ చేసిన తర్వాత ఈడీ రూస్ అవెన్యూ కోర్టులో కేజ్రీవాల్‌ను హాజరుపరిచింది.

## బీజేపీ నాలుగో జాబితా విడుదల




**చెన్నై:** లోక్‌సభ అభ్యర్థుల కోసం బీజేపీ నాలుగో జాబితా శుక్రవారం విడుదల చేసింది. తమిళనాడు నుంచి 14 స్థానాలకు, అలాగే.. పుదుచ్చేరి నుంచి ఒక స్థానానికి అభ్యర్థుల్ని ఖరారు చేసింది. మొత్తం 16 మందిలో పీ కార్తికేయిని చిదంబరం(ఎస్సీ నియోజకవర్గం) నుంచి అభ్యర్థిగా ఎంపిక చేసింది. కార్తికేయిని 2017లో అన్నాడీఎంకే నుంచి బీజేపీలో చేరారు. నటి నుంచి పొలిటీషియన్‌గా మారిన రాధికా శరత్‌కుమార్‌కు విరుద్‌నగర్ టికెట్ ఇచ్చింది. రాధిక భర్త శరత్ కుమార్ స్థాపించిన అఖిల ఇండియా సమతువ మక్కల్ కల్చి(%ూా×ూవీఖ%)ను ఈమధ్యే బీజేపీలో విలీనం చేశారు. బీజేపీ మూడో జాబితా గురువారం రిలీజ్ కాగా.. 9 మంది లిస్ట్‌లో కేంద్ర మంత్రి ఎల్ మురుగన్‌తో పాటు బీజేపీ స్టేట్ చీఫ్ అన్నామలైతో పాటు తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసైకి కూడా టికెట్ కేటాయించారు.

# కేసీఆర్ గెలుపు వ్యూహం

-మొదటి పేజి తరువాయి

మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మెదక్ పార్లమెంటు స్థానం నుంచి ఎమ్మెల్సీ, మాజీ ఐఏఎస్ అధికారి పి. వెంకట్రామిరెడ్డి పోటీ చేయనున్నారు. తాజాగా రెండు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో రానున్న లోక్‌సభ ఎన్నికలకుగాను బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికి 13 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించినట్లయింది. హైదరాబాద్, సికింద్రాబాద్, భువనగిరి, నల్గొండ ఎంపీ సీట్లకు గులాబీ పార్టీ ఇంకా అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. త్వరలోనే ఈ సీట్లకు కూడా అభ్యర్థులను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.

ఈ ఇద్దరిలో ఒకరు ఐపీఎస్‌గా.. మరొకరు ఐఏఎస్‌గా పనిచేసిన వారు. ఇద్దరూ వారి వారి వృత్తుల్లో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నవారే. ప్రవీణ్ కుమార్ వీఆర్ఎస్ తీసుకున్న ఆయన రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. బీఎస్పీలో చేరిన ఆయన్ను తెలంగాణ అధ్యక్ష పదవి కూడా వరించింది. అయితే.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తు విషయంలో నెలకొన్న విభేధాలతో బీఎస్పీకి రాజీనామా చేసి.. కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మొదట్నుంచీ నాగర్‌కర్నూలు నుంచి పోటీచేయాలని




భావించారు.. అనుకున్నట్లుగానే ఆయనకే టికెట్ దక్కింది. మెదక్ సీటు విషయానికొస్తే.. మొదట ఒంటేరు ప్రతాప్ రెడ్డిని ఫైనల్ చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇక మిగిలింది అధికారిక ప్రకటనే అని కూడా టాక్ నడిచింది. సీన్ కట్ చేస్తే.. ఒంటేరు స్థానంలో వెంకట్రామిరెడ్డిని ప్రకటించేసింది. ఉమ్మడి మెదక్ జిల్లాతో ఈయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఉమ్మడి మెదక్‌కు కలెక్టర్‌గా, ఇంచార్జీ కలెక్టర్‌గా కూడా పనిచేసిన అనుభవం ఉంది. దీంతోపాటు కేసీఆర్‌కు అత్యంత ఆప్తుడిగా కూడా ప్రత్యేక గుర్తింపు ఉంది. మరోవైపు.. వెంకట్రామిరెడ్డికి టికెట్ దక్కడంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కీలక పాత్ర పోషించినట్లుగా తెలుస్తోంది. ఇదే స్థానం నుంచి బీజేపీ నుంచి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పోటీ చేస్తుండగా.. కాంగ్రెస్ నుంచి ఎవరనే విషయం ఇంకా తేలలేదు.

**ఇప్పటి వరకూ అభ్యర్థులు ఇలా..**

చేవెళ్ల : కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాబాద్
వరంగల్ : డాక్టర్ కడియం కావ్య
మల్కాజ్‌గిరి : రాగిడి లక్ష్మారెడ్డి
ఆదిలాబాద్ : ఆత్రం సక్కు
జహీరాబాద్ : గాలి అనిల్ కుమార్
నిజామాబాద్ : బాజిరెడ్డి గోవర్ధన్
కరీంనగర్ : బోయినిపల్లి వినోద్ కుమార్
పెద్దపల్లి : కొప్పుల ఈశ్వర్
మహబూబ్ నగర్ : మన్నె శ్రీనివాస్ రెడ్డి
ఖమ్మం : నామా నాగేశ్వరరావు
మహబూబాబాద్ : మాలోత్ కవిత
మెదక్ : వెంకట్రామిరెడ్డి

# హస్తం గూటికి జీహెచ్ఎంసీ మేయర్?

-మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జీ దీపాదాస్ మున్షీతో కాసేపటి క్రితం విజయలక్ష్మి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత రోహిణ్ రెడ్డి కూడా వీరితో పాటు ఉన్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో, విజయలక్ష్మి కాంగ్రెస్ లో చేరబోతున్నారనే ప్రచారానికి మరింత బలం చేకూరినట్టయింది.

కాగా, తెలంగాణలో రాజకీయం మరోసారి ఆసక్తికరంగా మారింది. కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్ సిటీ నాయకులపై దృషి సారించింది. దీంతో, తాజాగా జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మితో తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మేయర్‌ను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో, ఆమె నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది.

అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో చేరాలని దీపాదాస్ మున్షీ ఆహ్వానించారు. కార్యకర్తలతో చర్చించిన తర్వాత నిర్ణయం చెబుతాను. వారి అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటాను. రెండు సార్లు నన్ను గెలిపించిన కార్యకర్తలకు చెప్పకుండా ఎలాంటి నిర్ణయం



తీసుకోను అని కామెంట్స్ చేశారు.

ఇదిలా ఉండగా.. తెలంగాణలో ఆపరేషన్ ఆకర్ష్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నేతలు వేగవంతం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ, అసంతృప్త నేతలను టార్గెట్ చేసి హస్తం గూటికి తెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల కాంగ్రెస్ గూటికి ప్రతిపక్ష పార్టీలోని సీనియర్ నేతలు, అంతకుముందు కాంగ్రెస్‌ను వీడిన నేతలు హస్తం గూటికి చేరుతున్నారు.

ఈ నేపథ్యంలోనే కేకే, విజయలక్ష్మి కాంగ్రెస్ నేతలతో కలిసి చర్చించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. వీరిద్దరూ పార్టీ మారే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు తెరపైకి వస్తున్నాయి. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగిన కేశవరావు, ఇప్పుడు తిరిగి సొంత గూటికి చేరే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. అయితే తాను పార్టీ మారడం లేదని కేకే చెప్పడం గమనార్హం. అయితే, త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మరోవైపు, కార్యకర్తలతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని మేయర్ విజయలక్ష్మి చెప్పారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసి ఓటమి పాలైన మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు సహా లోక్‌సభ ఎన్నికల్లో సీటు ఆశించి భంగపడ్డ నేతలంతా ప్రస్తుతం కాంగ్రెస్, బీజేపీల వైపు చూస్తున్నారు. ఇప్పటికే శానంపూడి సైదిరెడ్డి, ఆరూరి రమేశ్?వంటి నేతలు బీఆర్ఎస్‌ను వీడి బీజేపీ గూటికి చేరిపోయారు. మరికొంత మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ నేతలు సైతం ఇతర పార్టీల్లోని ముఖ్య నేతలను తమ పార్టీలోకి ఆహ్వానిస్తుండటం గమనార్హం.

# కేటీఆర్ పోరాటం ఫలించేనా

**హైదరాబాద్ :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో అరెస్టయి, ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల విచారణలో ఉన్న భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తరఫున ఆమె సోదరుడు, భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ న్యాయపోరాటం చేస్తున్నారు. కొద్దిరోజులుగా ఢిల్లీలోనే ఉంటున్న కేటీఆర్.. కవితను జైలు నుంచి విడుదల చేయించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. లాయర్లతో సంప్రదింపులు జరుపుతున్నారు. సీనియర్ లాయర్ల సూచనలతో దేశ సర్వోన్నత న్యాయస్థానంలో ఫిర్యాదులు దాఖలు చేస్తున్నారు. ఇప్పటికే ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల తీరును నిరసిస్తూ మొత్తం 537 పేజీల సమగ్ర వివరాలతో కవిత తరఫున న్యాయవాది మోహిత్ రావు సోమవారం సుప్రీంకోర్టులో ఓ ఫిర్యాదు దాఖలు చేశారు. ఈ అంశంపై కేటీఆర్ సుదీర్ఘంగా చర్చలు జరిపినట్టు తెలుస్తోంది.ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు కవితను ఖఓఒం కింద అరెస్టు చేసిన నేపథ్యంలో.. బెయిల్ వచ్చే అవకాశాలు తక్కువని వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ కేసులో ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు. సుఖేశ్ చంద్రశేఖర్ కూడా తీహార్ జైల్లోనే ఉన్నారు. ఆయన ఏకంగా తన న్యాయవాది ద్వారా కవితకు రెండు పేజీల లేఖ కూడా రాశారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవిత ఎలాంటి పాత్ర పోషించారు చూచాయగా చెప్పారు. కవిత నోరు విప్పితే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కూడా అరెస్టవుతారని.. ఆయనను కాపాడే ప్రయత్నం చేస్తే కవిత ఇంకా ఇబ్బందుల్లో పడుతుందని ఒకరకంగా హెచ్చరించే ప్రయత్నం చేశారు. అంటే ఈ కేసు మరిన్ని సంక్లిష్టతలు ఉన్నట్టు తెలుస్తోంది. గతంలో సుఖేష్ ఇదే స్థాయిలో లేఖలు విడుదల చేశారు.



అప్పట్లో ఆ లేఖలను భారత రాష్ట్ర సమితి నాయకులు ఖండించారు. కవిత తప్పుపట్టారు. కానీ కొంత కాలం తర్వాత ప్రస్తుతం అతడు చెప్పినట్టుగానే జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఓడిపోయింది.. ఆ పార్టీ ఓడిపోయిన కొద్ది రోజులకే కవిత అరెస్టయ్యారు.ఇక ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల విచారణలో ఉన్న కవితను మంగళవారం కేటీఆర్ ఒకరే కలిశారు. ఆదివారం కవితను ఆమె భర్త అనిల్, హరీష్ రావు తో కలిసి కేటీఆర్ పరామర్శించారు. సోమవారం కవితను కేటీఆర్, హరీష్ రావు పరామర్శించారు. మంగళవారం అనిల్, హరీష్ కాకుండా కేటీఆర్ ఒక్కరు మాత్రమే వెళ్లారు. కవిత భర్తకు ఇప్పటికే ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు తాఖీదులు ఇచ్చారు. దీంతో ఆయన పది రోజుల వరకు హాజరు కాలేనని ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల కు లేఖ పంపారు. దీంతో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయన కవితను కలవడానికి వీలుపడదు. నిబంధనల ప్రకారం సాయంత్రం ఐదు గంటలకు కవిత విచారణ సమయం ముగుస్తోంది. ఐదు గంటల 30 నిమిషాలకు వైద్యుల బృందం కవితకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. 6 గంటలకు ఎన్ ఫోర్స్ మెంట్ డిప్యూటీ డాక్టర్ భానుప్రియ మీనా కార్యాలయం నుంచి వెళ్ళిపోతున్నారు. ఇక మంగళవారం కవితను కలిసే సమయంలో కోర్టు మార్పులు చేసింది. ఆరు నుంచి ఏడు గంటల వరకు కుటుంబ సభ్యులను కలవడానికి న్యాయస్థానం అనుమతి ఇచ్చింది.కవితను విచారిస్తున్న క్రమంలో.. ఏ అంశాల మీద ప్రశ్నలు అడుగుతున్నారో..ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు వీడియో రికార్డింగ్ చేస్తున్నారు.. అయితే గతంలో ఇదే కేసుకు సంబంధించి కవిత సెల్ ఫోన్ లను ఈడి అధికారులకు అప్పగించారు. ఇటీవల కవితను అరెస్ట్ చేసినప్పుడు ఆమె, ఆమె వ్యక్తిగత సిబ్బంది ఫోన్లను ఈడి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని అన్ లాక్ చేశారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. గతంలో కవిత చాలావరకు ఫోన్లను ధ్వంసం చేశారని.. వాటిని రిట్రైవ్ చేయడం ద్వారా సమాచారాన్ని తిరిగి సేకరించే ప్రయత్నాన్ని ఈడి అధికారులు చేస్తున్నారని అప్పట్లో ప్రచారం జరిగింది. మరి అప్పుడు కవిత ఇచ్చిన సెల్ ఫోన్ల ద్వారా ఈడి అధికారులు ఏమైనా సమాచారాన్ని సేకరించారా? లేదా కవిత వేరే ఫోన్లను ఇచ్చి ఈడి అధికారులను తికమకపెట్టారా? ప్రస్తుత ఫోన్లలో ఏమైనా సమాచారం దాగుందా? కొంతకాలం గడిస్తే తప్ప ఈ ప్రశ్నలకు సమాధానాలు లభించడం కష్టం. మరోవైపు అనుబంధ పిటిషన్లు దాఖలు చేసేందుకు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది.

## పార్లమెంట్ ఎన్నికల ముందు మరో కుట్రకు తెరలేపిన మోదీ

**హైదరాబాద్:** ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ప్రభుత్వం ఖూనీ చేస్తుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీజేపీ బాండ్లు, ఫండ్ల పేరిట పలువురిని ఇబ్బంది పెడుతూ వేల కోట్లు దండుకుందని మండిపడ్డారు. కాంగ్రెస్‌కి చెందిన 4బ్యాంక్‌లలో 11 అకౌంట్లని ఎందుకు సీజ్ చేసిందని ప్రశ్నించారు. రూ. 210 కోట్ల డొనేషన్లలో రూ. 14 లక్షల క్యాష్ లావాదేవీలు జరిపిందనే చిన్న కారణంతో అకౌంట్లను కేంద్రం ఎలా సీజ్ చేస్తుందని నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల ముందు అకౌంట్లను సీజ్ చేసి ఖాతాలో ఉన్న డబ్బులను వాడుకోకుండా ఆంక్షలు విధించిందని ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఎన్నికల ముందు మరో కుట్రకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెరలేపారని అన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం చేస్తోందని




విరుచుకుపడ్డారు. దేశ చరిత్రలో ఏ పొలిటికల్ పార్టీ కూడా ఇన్ కమ్ టాక్స్ కట్టిన చరిత్ర లేదని అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల విషయంలో బీజేపీ పెద్ద స్కామ్ చేసిందన్నారు. కేంద్రాన్ని ఈ విషయంలో ఈసీ, సుప్రీంకోర్టు మొట్టికాయలు వేయలేదా అని ప్రశ్నించారు. 50% పైగా ఎలక్టోరల్ బాండ్ల డబ్బును బీజేపీ ఖాతాలోకి మళ్లించారని ఆరోపించారు. మేఘా కంపెనీ రూ. 170 కోట్ల ఎలక్టోరల్ బాండ్లను బీజేపీకి ఇచ్చిందన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో కమలం పార్టీ డోనేషన్లు 10 రేట్లు ఎలా పెరిగాయని ప్రశ్నించారు. దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని బీజేపీ దౌర్జన్యాలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. మతం, దేవుళ్లు, అక్షింతల పేరిట మళ్లీ అధికారంలోకి రావాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. మోదీ ప్రభుత్వం హయాంలో పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చిందని అన్నారు. పేదలకు అన్యాయం చేసే బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీజేపీ బాండ్లు, ఫండ్ల పేరిట ఇబ్బంది పెడుతూ వేల కోట్లు దండుకుంటుందని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

## డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు



హైదరాబాద్: నగర శివారులో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. ఐడీఏ బొల్లారంలో భారీగా దాదాపు 9 కోట్ల రూపాయల విలువచేసే మాదక ద్రవ్యాలను శుక్రవారం డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇంటర్ పోల్ సహకారంతో బొల్లారంలో డ్రగ్స్ రాకెట్‌ను గుట్టురట్టు చేశారు. స్థానికంగా డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు సమాచారం అందడంతో పీఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో అధికారులు సోదాలు నిర్వహించారు. నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించి.. రూ. 9 కోట్ల విలువైన 90 కిలోల మేపిడ్రిన్ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. గత పదేళ్లుగా ఈ డ్రగ్స్‌ను తయారు చేసి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. విదేశాలకు తరలిస్తున్న కస్తూరిరెడ్డిని అరెస్ట్ చేశారు. సిగరెట్ ప్యాకెట్లలో వాటిని పెట్టి బయటకు తరలిస్తున్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లోనూ నిషేధిత డ్రగ్స్ అమ్మినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

## కవిత అరెస్టు కక్ష సాధింపే: బీఆర్ఎస్ ఎంపీలు



**ఢిల్లీ:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టు రాజకీయ కక్ష సాధింపేనని బీఆర్ఎస్ ఎంపీలు మండిపడ్డారు. పార్టీ ఎంపీలు నామా నాగేశ్వర్‌రావు, వద్దిరాజు రవిచంద్ర, సురేష్‌రెడ్డి, మన్నె శ్రీనివాస్ ఢిల్లీలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ప్రాంతీయ పార్టీలను దెబ్బ కొట్టేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, ఇందులో భాగంగానే లోక్‌సభ ఎన్నికల ముందు కవిత అరెస్టు జరిగిందన్నారు. నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ తమను సరెండర్ చేసుకునేందుకే ఇలాంటి దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రాంతీయ పార్టీలను దెబ్బకొట్టాలనే అనే ఆలోచన ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హితవు పలికారు. ఎంపీ సురేష్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలను అరెస్టు చేయడం శోచనీయమన్నారు. బీఆర్ఎస్ పార్టీని చీల్చేందుకు ఉద్యమ సమయంలో కూడా ఇవే ప్రయత్నాలు చేశారన్నారు. వీటన్నింటినీ ఎదుర్కొని తెలంగాణ సాధించామని, ఇప్పుడు కూడా కేసుల నుంచి క్లీన్‌గా బయటపడతామని చెప్పారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ కవిత బాధితురాలే తప్ప, నిందితురాలు కాదన్నారు. ఆమె కడిగిన ముత్యంలా ఈ కేసు నుంచి బయటపడతారన్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కవితను అరెస్ట్ చేశారన్నారు. బీజేపీ చర్యలను ప్రజలు ఎన్నికల్లో తిప్పి కొట్టడం ఖాయమన్నారు. ఎంపీ మన్నె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులను దొంగల్లా అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు.

## బోసిపోతున్న సచివాలయం..



-మొదటి పేజి తరువాయి

వరకు సచివాలయానికి రావద్దని ఆయన నిర్ణయించుకున్నారు. ఇక మంత్రులు కూడా సచివాలయానికి రావడం లేదు. మంత్రులు తమ తమ జిల్లాల్లో ఎన్నికల ప్రచారంలో బిజీ అయ్యారు. ప్రభుత్వానికి సంబంధించిన రోజూ వారీ వ్యవహారాలను తమ ఇళ్ల నుంచే పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు అందుబాటులో లేకపోవడంతో సాధారణ ప్రజలు, సందర్శకులు సచివాయలంలో కనిపించడం లేదు. సాధారణంగా సందర్శకులకు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సచివాలయంలోనికి అనుమతి ఉంటుంది. అయితే, మంత్రులను కలుసుకోడానికి వచ్చే ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర నాయకులకు ఆ నిబంధన వర్తించబోదు. కానీ ఎవరైనా మంత్రులను కలుసుకోడానికి ప్రత్యేక అనుమతి తీసుకుంటే సాధారణ వేళల్లోనూ మంత్రుల పేషీ నుంచి భద్రతా సిబ్బందికి సమాచారం వస్తుంది. అప్పుడే వారిని లోనికి అనుమతిస్తారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అధికారులను కలుసుకోడానికి యధావిధిగా అనుమతి ఉంది. అయినప్పటికీ ఎన్నికల కోడ్ పరిమితుల దృష్ట్యా అన్ని పనులు అవ్వడం లేదని భావించి ఎక్కువ మంది సందర్శకులు సచివాలయానికి రావడం మానేశారు. దీంతో సచివాలయానికి భారీగా రద్దీ తగ్గింది.మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న ఆయా సమస్యలు, జరుగుతున్న పరీక్షలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఎప్పటికప్పుడు సచివాలయం కేంద్రంగా అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అలాగే పగడ్బందిగా ఎన్నికల నిర్వహణకు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.

## దానం నాగేందర్‌తో సహా పలువురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

-మొదటి పేజి తరువాయి

పేర్కొనలేదన్నారు. వాదనలు విన్న హైకోర్టు.. వివరణ ఇవ్వాలంటూ దానం నాగేందర్‌కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెల 18కి వాయిదా వేసింది. దానంతోపాటు పలువురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దానం నాగేందర్, కోవా లక్ష్మి, మాగంటి గోపీనాథ్, కూనంనేని, మధుసూదన్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డికి నోటీసులు పంపింది. వీరంతా ఎన్నికల్లో తప్పుడు అఫడవిట్లు సమర్పించారని హైకోర్టులో వేర్వేరు పిటిషనలు దాఖలయ్యాయి.

## సంపాదకీయం

# రాజకీయ లబ్ధికే సీఏఏ అమలు

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ముందు నుంచి చెప్పినట్లుగా వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) ఈ నెల 11 నుంచి అమల్లోకి తెచ్చింది.మతం ఆధారంగా పౌరసత్వం ఇవ్వడం దేశ సమగ్రతకు, సమైక్యతకు భగ్నం కలిగించేది. మైనార్టీలలో ఉన్న భయాన్ని తొలగించకుండా, వారి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా ఎన్నికల్లో గెలవడం కోసం మాత్రమే సీఏఏను అమలులోకి తెచ్చింది. ముస్లిమేతరులకు మాత్రమే పౌరసత్వం ఇస్తామనడం భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం.. సమానత్వ హక్కును నిరాకరించడమే అవుతుంది. 2019 డిసెంబర్‌లో ప్రతిపక్షాల వ్యతిరేకత మధ్య అప్రజాస్వామ్య పద్ధతుల్లో సీఏఏని పార్లమెంట్లో ఆమోదింప చేసుకున్నారు. ఆ సమయంలో పెద్ద ఎత్తున నిరసనలు, ఉద్యమాలు దేశంలో చోటు చేసుకోవడంతో వందమంది పైగా దేశ పౌరులు మృతి చెందారు. ప్రజా ప్రతిఘటన తీవ్రతరం కావడంతో కేంద్రం తాత్కాలికంగా వెనక్కి తగ్గింది. ఈ పౌరసత్వ సవరణ ద్వారా 2014 డిసెంబర్ 31 కంటే ముందు పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల నుంచి భారతదేశానికి వలస వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు పౌరసత్వం ఇస్తున్నట్లు చట్టంలో పేర్కొన్నారు. గతంలో అమిత్ షా చెప్పినట్లు మొదట సీఏఏ అమలవుతుంది. ఆ తర్వాత జాతీయ జనాభా పట్టిక (ఎన్పీఆర్), జాతీయ పౌర జాబితా (ఎన్ఆర్సీ) అమల్లోకి వస్తాయి. అయితే అస్సాంలో ఎన్నార్సీ అనుభవాలు అనేకం మన ముందున్నాయి. 19 లక్షల మంది సరైన పత్రాలు అందించలేకపోయారు. తద్వారా పౌరసత్వాన్ని కోల్పోయారు. ఇదే పరిస్థితి భవిష్యత్తులో భారత ప్రజానీకం ఎదుర్కోనున్నారు. మరో విషయం గమనించాలి. శ్రీలంకలో ఉన్న హిందువులు ఏండ్ల తరబడి మత హింసను ఎదుర్కొంటున్నారు. ఆ విషయాన్ని బీజేపీ పట్టించుకోవడం లేదు. ఎందుకంటే వారంతా తమిళులు. ఇది వారిపై వివక్ష కాదా? మయన్మార్ నుండి వచ్చిన రోహింగ్యాలకు, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ నుండి వచ్చిన అహ్మదీయులు, హజరాలు లాంటి వాళ్లు పౌరసత్వం పొందేందుకు అనర్హులంటుంది ఈ ప్రభుత్వం. ఇది మత పరమైన వివక్ష కాదని చెప్పగలమా? ముస్లింలను మినహాయించిన తర్వాత భవిష్యత్తులో మైనార్టీలుగా ఉన్న మిగతా మతాలను మినహాయించబోమని గ్యారంటీగా చెప్పగలరా? ముస్లింలకు రిజర్వేషన్లు రద్దు చేస్తామని అమిత్ షా హైదరాబాద్‌లో జరిగిన నిన్నటి సభలో ప్రకటించారు. ఇది దేనికి సంకేతమో అర్ధం కానిది కాదుగా? గత పదేండ్లలో అనేకమంది బీజేపీ ప్రజా ప్రతినిధులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు రాజ్యాంగం పట్ల వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని మార్చేస్తామని ప్రకటించారు. విద్వేషపూరిత వ్యాఖ్యలెన్నో చేశారు. లౌకిక వ్యవస్థను తీసేస్తామని మనుస్మృతిని అమలు చేస్తామని బహిరంగంగానే చెప్పుకొచ్చారు. గోవాల్కర్, గాడ్సే వారసులైన బీజేపీ పాలకులు 2019 ఎన్నికల్లో పుల్వామా సర్జికల్ స్ట్రైక్, దేశభక్తి పేరుతో ఓట్లు పొంది అధికారంలోకి వచ్చారు. మళ్లీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచేందుకు సీఏఏను ముందుకు తెచ్చారు. ఇప్పుడు రామ జన్మభూమి పేరుతో ఓట్లు రాలే పరిస్థితి లేదు. కృష్ణుని పేరు ఎత్తినా, దేవాలయాల చుట్టూ తిరిగినా మళ్లీ ఎన్నికల్లో గెలిచే పరిస్థితి లేకపోవడంతో పౌరసత్వాన్ని అమలు చేయడం ద్వారా ఓట్లను పొందాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఎలక్టోరల్ బాండ్లలో పెద్ద ఎత్తున లాభపడింది బీజేపీ పాలకులు. దీని నుంచి దృష్టి మరల్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. నిజంగా పౌరసత్వ సవరణతో భారత ప్రజలకు కొత్తగా వచ్చే ప్రయోజనం ఏమీ లేదు. మరోవైపు దేశంలో నిరుద్యోగం పెద్ద ఎత్తున పెరిగిపోయింది, ధరలు పెరిగాయి. అదానీ, అంబానీ వంటి వారు అభివృద్ధి చెందారు. దేశం తిరోగమనం వైపు వెళ్ళింది. బుల్డోజర్ రాజ్ సంస్కృతి అమలవుతోంది. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న బీజేపీ ఇప్పుడు ఉద్యోగాల గురించి మాట్లాడటం లేదు. నల్లధనాన్ని తీసుకొస్తానని చెప్పి మాట మార్చారు. పెద్ద ఎత్తున ప్రజలపై తీవ్రమైన దాడి కొనసాగుతోంది. మద్దతు ధర కోసం రైతులు ఉద్యమిస్తున్నారు. కార్మికవర్గం హక్కుల కోసం, సమాన వేతనం కోసం పోరాడుతుంది. పాత పెన్షన్ అమలు కోసం ఉద్యోగులు, ఉపాధి కోసం యువజనులు స్వేచ్ఛ కోసం మహిళలు, కులగణన కోసం అణగారిన ప్రజలు, మెరుగైన రిజర్వేషన్స్ కోసం, ప్రాథమిక హక్కుల కోసం ఉద్యమాలు నిత్యం జరుగుతున్నాయి. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన సమస్యలు రాజకీయ ఎజెండాగా మారకుండా చేసేందుకు పౌరసత్వం అమలు పేరుతో ప్రజల మధ్య అగ్ని రాజేశారు. మతాల పేరుతో ప్రజలను చీల్చి రాజకీయంగా లబ్ధి పొందాలనుకునే పాలకుల కుట్రలను తిప్పి కొట్టాలి.

# విప్లవ అమర వీరుడు సుఖ్‌దేవ్



భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ముగ్గురు అమర వీరుల త్యాగం మరువ లేనిది. పంజాబ్ కేసరి బిరుదాంకితులైన, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు లాలా లజపత్ రాయ్ సైమన్ కమీషన్ కు వ్యతిరేకంగా లాహోర్ లో జరిగిన నిరసన ఊరేగింపులలో ఇంగ్లీషు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్ చేతిలో ఘోరంగా లాఠీ దెబ్బలు తిని, 1928 నవంబరు 17న మరణించారు. ఈ క్రమంలో లజపత్ రాయ్ హత్యకు ప్రతీకారంగా, స్కాట్ ను హతమార్చే వ్యూహం అమలులో పొరపాటున స్కాట్ అనుకుని జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను ముగ్గురికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్, రాజ్‌గురుతో పాటు సుఖ్ దేవ్ థాపర్ ను 1931 మార్చి 23న లాహోరు సెంట్రల్ జైలులో సాయంకాలం ఉరి తీశారు. అలా ఆ ముగ్గురు త్యాగ మూర్తులు అమరులైనారు. సుఖ్ దేవ్ థాపర్ (15 మే 1907 – మార్చి 23, 1931) భారత స్వాతంత్ర్య సమర, ఉద్యమ కారుడు. ఆయన భగత్ సింగ్, రాజ్‌గురుల సహచరుడు. సుఖ్ దేవ్ హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అనే సంస్థలో ముఖ్యమైన నాయకుడు. లాహోర్ నేషనల్ కాలేజిలో భారత పురాతన ఔన్నత్యాన్ని అధ్యయనం చేయడానికి, ప్రపంచ విప్లవ పరిణామాలు పరిశీలించడానికి ఒక అధ్యయన కేంద్రాన్ని (స్టడీ సర్కిల్) ప్రాంభించాడంటారు. తన సహచరు లైన భగత్ సింగ్ , కామ్రేడ్ రామ చంద్ర, భగవతీ చరణ్ వోహ్రా లతో కలిసి లాహోరులో “నవ జవాన్ భారత సభ” ప్రారంభించాడు. దేశ స్వాంతంత్ర్యానికి యువతను ఉత్తేజితులను చేయడం, ప్రజలలో హేతు వాదాన్ని పెంపొందించడం, మత వైషమ్యాలను నిరోధించడం, అంటరాని తనాన్ని అరికట్టడం ఆ సంస్థ ఆశయాలు. పండిట్ రామప్రసాద్ బిస్మిల్, చంద్రశేఖర ఆజాద్‌ల ప్రభావం సుఖదేవ్‌పై బలంగా ఉండేది. ఖైదీల పట్ల చూపుతున్న అమానుష విధానాలకు వ్యతిరేకంగా 1929లో జరిగిన నిరాహార దీక్షలో సుఖదేవ్ పాల్గొన్నాడు.

1927లో భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్ లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాలా లజపత్ రాయ్ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనంగా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమిస్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీతో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చనిపోయాడు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడా నికి విప్లవ కారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్ లతో భగత్ సింగ్ చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొరపాటుగా స్కాట్ అనుకుని, జైగోపాల్ ఆయనను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చినం దుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు.

భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను ప్రచురించారు. ఔుతీతీఖుత్ శీట జుఇవఎబ్ఱశీఅ ాఅ ావత్వఅఎవ ాట ఐమఫ్త్ర అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి. జైలు సూపరింటెండెంట్ సంతకం చేసిన పేపర్‌ను టైమ్స్ ఫ్యాక్ట్ చెక్ గుర్తించి బహిర్గతం చేసి, లాహోర్ లోని పంజాబ్ శాఖలో ఈ పత్రాలను ఇటీవల ప్రదర్శనకు ఉంచారు. 1930 అక్టోబర్ 7 న న్యాయ స్థానము తీర్పును వెలువరించింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడింది. విచారణ ఎదుర్కొన్న వారందరికీ వివిధ శిక్షలు ఇవ్వబడ్డాయి. ఉరిశిక్ష: 1.భగత్ సింగ్ 2. సుఖ్‌దేవ్ 3. రాజగురులకుబీ అలాగే ఆజన్మాంతర జీవిత ఖైదు: 1.కిశోరీ లాల్ 2. మహావీర్ సింహ్ (అండమాన్లో 9 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడు. 3. విజయ్ కుమార్ సింహ్ 4. శివవర్మ 5. గయా ప్రసాద్ 6. జయ దేవ్ కపూర్ 7. కమల్ నాథ్ తివారి లకుబీ అలాగే జీవిత ఖైదు: 1.కుందాన్లాల్ ( 7 సంవత్సరాలు) 2. ప్రేమదత్ ( 5 సంవత్సరాలు)లకుబీ అలాగే అజయ్ ఘోష్, సురేంద్రనాథ్ పాండియ ఇంకా జితేంద్రనాథ్ సన్యాల్ లను విడిచి పెట్టారు. విచారణలో ఉన్న వారందరూ కోర్టులను బహిష్కరించడం వలన తీర్పును లాహోర్ లోని సెంట్రల్ జైలులో వినిపించారు. తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరి తీయ కుండా కాల్పుల బృందం చేత హత మార్చాలని జైలులో ఉన్నప్పుడు భగత్ సింగ్ , మరో ఇద్దరు వైస్రాయికి లేఖ రాశారు. క్షమాభిక్ష ముసాయిదా లేఖపై సంతకం కోసం భగత్ సింగ్ మిత్రుడు ప్రన్నత్ మెహతా ఆయనను ఉరి తీయడానికి నాలుగు రోజుల ముందు మార్చి 20న జైలులో కలిశాడు. అయితే సంతకం చేయడానికి సింగ్ నిరాకరించాడు. మార్చి 23న ఉరి తీసినట్లు జైలు అధికారులు మరణ ధ్రువీకరణ పత్రాన్ని విడుదల చేశారు. అప్పటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం, భగత్ సింగ్‌ను ముందుగానే ఉరితీశారు. సాధారణంగా ఉదయం 8 గంటలకు ఉరి తీసేవారు. అయితే ఏమి జరిగిందో ప్రజలు తెలుసుకునే లోగానే ఆయన్ను ఉరితీయాలని నిర్ణయించుకుని...సుమారు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉరి తీశారు. తాపర్ సుఖ్ దేవ్, శివరామ్ రాజ్‌గురు లను లాహోర్ సెంట్రల్ జైలులో తర్వాత ఉరి తీశారు. వారి మృత దేహాలను సట్లెజ్ నది ఒడ్డున రహస్యంగా దహనం చేశారు. సుఖ్ దేవ్ ను ఉరి తీయడానికి ముందు, ఆయన మహాత్మా గాంధీకి ఒక లేఖ వ్రాశాడు. విప్లవ మార్గంలో ఉద్యమిస్తున్న వారిపట్ల మహాత్మా గాంధీ అనుసరిస్తున్న ప్రతికూల ధోరణిని ఈ లేఖలో సుఖ్‌దేవ్ విమర్శించాడు. సుఖ్ దేవ్‌కు ఉరి శిక్ష వేయడానికి ఆధారమైన ప్రధాన సాక్ష్యం హంసరాజ్ వోహ్రా ఇచ్చాడు. అయితే సుఖ్ దేవ్ స్వయంగా తన నేరాన్ని అంగీకరించాడని వోహ్రా వివరించాడు. ముగ్గురు త్యాగధనుల వీర మరణాలు వృథా కాలేదు, ఎందరో యువకులను భారత స్వాతంత్ర్యో ద్యమము వైపుకు మరల్చింది.

# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత



నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారము. ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపరూపమైన పదార్థము. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరూ అంతే అవసరం. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహాసముద్రాలు ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టి గడ్డలా ఉంటుంది భూమి. భూమిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. అంతటి అమూల్యమైన నీటి విలువను తెలుసు కోడానికి, దానిని వృథా చేయకుండా అవగాహన కల్పించడానికి ఐక్యరాజ్యసమితి 1993 నుంచి ప్రతి సంవత్సరం మార్చి 22న అంతర్జాతీయ జల దినోత్సవంగా గుర్తించాలని నిర్ణయించింది. ఐక్య రాజ్య సమితి, ప్రపంచ జల దినోత్సవాన్ని 1992 యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్, రియో డి జెనీరియో సమావేశంలో ప్రతిపాదించింది. దీన్ని 1993వ సంవత్సరం నుంచి నిర్వహించడం ప్రారంభించారు.

మెరుగైన మంచి నీటి వనరుల నిర్వహణ, ప్రాముఖ్యత పట్ల అవగాహనా కల్పించడం కోసం ఐక్య రాజ్య తెలంగాణ ప్రతి సంవత్సరం మార్చి 22ను ప్రపంచ జల దినోత్సవంగా జరుపుతుంది.

భారత్‌లో సింధు నాగరికత, ఈజిప్టులో నైలు నది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. మన చరిత్రంతా జలవనరుల తోనే ముడిపడి ఉంది. నీటిని పరిరక్షించు కోవాలనే నినాదాన్ని ప్రాచీన నాగరికతలు వెల్లడించాయి. భారతీయులకు నీటి విలువ తెలుసు కనుకే నదులను పూజించే ఆచారం ఉంది. నీటిని పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు హారతులిస్తారు. నారం అంటే నీరు. నీటిలో ఉంటాడు కాబట్టి శ్రీమహావిష్ణువుకు నారాయణుడు అని పేరు. నీటినే రూపంగా స్వీకరించి విష్ణువు నీటి విలువను చెప్తున్నాడు. శివుడు ఏకంగా గంగను తన తలపై ధరించి గంగాధరుడయ్యాడు. నీటిని వృధా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకమని పురాణాలు, ప్రాచీన గ్రంధాలు స్పష్టం చేస్తున్నాయి. నీరు మూడు రూపాలలో... ఘన రూపం అంటే మంచు గడ్డల రూపంలోను, ద్రవ రూపం, సముద్రాలు, నదులు, తటకములు మొదలగునవి, వాయు రూపంలో భూమండలం పై 71 శాతానికి పైగా ఆవరించి ఉంది. క్రొత్త క్రొత్త సమ్మేళన పదార్థముల తోను, విష పూరిత రసాయన పదార్థాల తోను నీరు కలుషిత మౌతున్నది. అలా కలుషితమైన జలము జల చక్రము ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థములను, అనగా రసాయన పదార్థములను కూడా కలుపుకొని వాయు రూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించ గానే ద్రవించి తిరిగి వర్ష రూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినపుడు రంగులలో వర్షము కురవడము, ఆమ్ల వర్షాలు కురవడము సర్వ సాధారణము. దాంతో ప్రకృతికి అపార నష్టము జగురుతున్నది.

జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి, ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త దావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవ రసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది. నీటి ఎద్దడిని ప్రపంచంలో 80 దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్లు నడిచి పోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలు ఉన్నారు. మంచి నీల్లు దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగు మురికి నీటినే తాగాల్సిన దుస్థితిలో ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా, కనీసం తాగు నీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహు దూరం కిలో మీటర్ల వరకు నడిచి వెళ్లి త్రాగు నీటిని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం. మంచినీటి కంటే సముద్రపు నీరు చాలా ఎక్కువ పరిమాణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99% ఉన్నది ఉప్పునీరే. ఇది 97% సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది త్రాగడానికి పనికొచ్చే నీరు 1% మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86%, నదుల్లో 0.02% ఉండగా మిగిలినవి భూగర్భ జలాలు. ప్రపంచ వ్యాప్తంగా త్రాగడానికి ఉపయోగపడే నీరు 0.3% మాత్రమే.

నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. జీవవైవిధ్య పరిరక్షణ. జీవం జలంతోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా..నీటిని వృధా చేస్తున్నాం..నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడి పోతుంటే..మనకు అందుబాటులో ఉన్న నీటిని వృధా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే..2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని. ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారనీ..(కెమికల్ బాత్) వాటితోనే స్నానాలు చేస్తారనీ..దేశ సరిహద్దుల్లో కాపలా కాయాల్సిన సైనికులు నీటి వనరుల చుట్టు కాపలా కాసా పరిస్థితి ఉంటుందని.. తలంటు కోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడి గుండుతో జీవిస్తారనీ, స్త్రీ పురుషులందరూ రోజు తల షేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితిని ఎలా ఉంటుందో అంచనా వేయొచ్చు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా.. ఉన్న నీటిని సద్వినియోగం చేసు కోవడం, వృథాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వి నియోగం..తదితరాలన్నింటికీ ప్రాధాన్య మివ్వాలి.

http://vaasthavanestham.com

# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

# స్థానిక వార్తలు



## జర్నలిస్టులపై కాంగ్రెస్ నాయకుడి దౌర్జన్యం

- అక్రమఇసుక రవాణా ఫోటో తీసినందుకు దాడులు
- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు



**వాస్తవ నేస్తం,కోటగిరి:** అధికార కాంగ్రెస్ పార్టీ పేరురు చెప్పుకుని పోతంగల్ మండల కాంగ్రెస్ నాయకుడు చేస్తున్న ఇసుక అక్రమ రవాణాకు చెందిన ఇసుక ట్రాక్టర్ ఫోటోలు, వీడియోలు తీస్తున్న జర్నలిస్ట్ ల పైఅ నాయకుడు దౌర్జన్యాయానికి పాల్పడ్డాడు. పోతంగాల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకుడు పార్టీ పెద్దల పేర్లు చెప్పుకొని అక్రమ దందాలకు తెరలేపి పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించటమే కాకుండా బాన్సువాడ నియోజకవర్గ స్థాయి లీడర్లు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని మరచి పార్టీ కి చెడ్డపేరు తీసుకొస్తుండటం గమనార్హం. ఓవైపు పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పోతంగల్ మండలంలోని అక్రమ ఇసుక మాఫియా కు తెరలేపుతున్న కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరు ప్రజల్లో పార్టీ పై వ్యతిరేకత పెరిగేలా చేస్తుంది. ఉమ్మడి కోటగిరి మండలానికి చెందిన కొందరు రిపోర్టర్లు గురువారం పోతంగల్ మంజీరా తీరం నుండి అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్ల ఫోటోలు తీయగా ఆ ట్రాక్టర్ యజమాని అయిన సదరు కాంగ్రెస్ నాయకుడు రిపోర్టర్ల పై దాడిచేసి దురుసుగా ప్రవర్తించడమే కాకుండా ఫోటోలు తీస్తున్న రిపోర్టర్ల ఫోన్లు లాక్కొని తమ ట్రాక్టర్ ఫోటోలు తీస్తే రిపోర్టర్లను చంపి పారేస్తానని బెదిరించడం పై ఉమ్మడి కోటగిరి మండలం ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. సదరు కాంగ్రెస్ నాయకుడి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సాయిలు, సుదీప్, శ్రీనివాసరావు, రాము, పెంటయ్య, శ్రీకాంత్, కృష్ణ, నర్సింలు, సాయిలు, సైదయ్య, రాజు, సమీర్, నరేష్, సాయిబాబా గౌడ్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్వేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**వాస్తవ నేస్తం,ఏర్గట్ల** రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన అన్వేష్ రెడ్డి ని ఏర్గట్ల మండల కేంద్రములోని కాంగ్రెస్ పార్టీ నాయకులు తన స్వగ్రామంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివనోళ్ళ శివకుమార్, ముస్కుమోహన్, బద్దం లింగారెడ్డి, గడ్డం జీవన్, అజయ్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలం బాగాపూర్ గ్రామంలోని శ్రీలక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఆలయ అర్చకుడు పేరంబుదూర్ నరసింహస్వామి ఆధ్వర్యంలో శాంతి పఠం, గణపతి గౌరి పూజ, స్వస్తి పుణ్యహవచనం,ధ్వజారోహణం, గోపూజ, యాగశాల ప్రవేశం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల భక్తులు స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సరిహద్దుల్లో పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలి



**వాస్తవ నేస్తం,కుంటాల:** మండలం దౌనెల్లి తాండ వద్ద పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహరాష్ట్రకు సరిహద్దులో కుంటాల మండలం ఉండడంతో పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలన్నారు. అనంతరం పోలిస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. అక్రమంగా మద్యం వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

## వెటర్నరీ మెడికల్ ఏజన్సీ పై డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడులు

**అనుమతులు లేకుండా విక్రయిస్తున్న మందులు సీజ్**



**వాస్తవ నేస్తం,అనంతగిరి:** కోదాడ పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్ లో శ్రీ నందిని వెటర్నరీ పై డ్రగ్ కంట్రోల్ అధికారులు దాడులు నిర్వహించారు. అనుమతి లేకుండా నిల్వ ఉంచిన నాలుగు లక్షల ఇరవై మూడు వేల రూపాయల మందులను సీజ్ చేసినట్లు అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్ దాస్ తెలిపారు. ఇందులో 17 వేల రూపాయల గడువు తీరిన మందులను, ఆరు వేల రూపాయల నమూనా మందులను (శాంపిల్స్) గుర్తించినట్లు అధికారులు తెలిపారు. టోల్ ఫ్రీ ద్వారా వచ్చిన ఫిర్యాదుతో దాడులు చేసినట్లు ఆయన తెలిపారు. గత కొంత కాలంగా కోదాడ లో మెడికల్ దుకాణాలపై దాడులు నిర్వహిస్తున్నా దుకాణ యాజమాన్యులలో మార్పు రాకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక నుండి అయినా మెడికల్ దుకాణ యజమానులు సరైన నిబంధనలు పాటించాలని ముందు మరిన్ని దాడులకు ఆస్కారం ఉందని ఆయన తెలిపారు. ఈ దాడులలో సూర్యాపేట డ్రగ్ ఇన్సపెక్టర్ సురేందర్ తో పాటు నల్లగొండ, భువనగిరి డ్రగ్ ఇన్సపెక్టర్లు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాసమ్యంలో ఓటు హక్కు కీలకం






జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**వాస్తవ నేస్తం,భీంపూర్:** ప్రజాసమ్యంలో ఓటు హక్కు కీలకం అని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దానిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. భీంపూర్ మండలం బెల్సారీ రాంపూర్ గ్రామాన్ని శుక్రవారం అధికారులతో కలిసి సందర్శించారు. గ్రామంలోని పోలింగ్ స్టేషన్ ను పరిశీలించి గ్రామం బయట ఉన్న టీడబ్ల్యూపీఎస్ నుంచి ప్రజల సౌకర్యార్థం పోలింగ్ స్టేషన్ ను గ్రామంలో ఉన్న మండలపరిషత్ పాఠశాలకు మారుస్తున్నట్లు వెల్లడించారు. పోలింగ్ స్టేషన్ 800 పై చిలుకు ఓటర్లకు సౌకర్యంగా ఉంటుందన్నారు. పోలింగ్ స్టేషన్ లో అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బడిలో పిల్లల చదువులు పరిశీలించారు. తరువాత అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం అందేవిధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ నారాయణరావు, ఎంపిడివో గోపాలకృష్ణ రెడ్డి, ఆర్డబ్ల్యులుఎస్ ఏఈ చంద్రశేఖర్, హెచ్ఎమ్ వెంకటేష్, ఎంపీపీ రత్న ప్రభ సంతోష్, మాజీ సర్పంచ్ రూప శంకర్, వైద్య సిబ్బంది తదతరులు ఉన్నారు.

## బాల కార్మికులు, బాల్య వివాహాలపై మండల స్థాయి అవగాహన సదస్సు




**వాస్తవ నేస్తం,బోనకల్:** బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వల్ల బాలల హక్కులకు భంగం కలుగుతుందని మండల తహసీల్దార్ పున్నం చందర్ అన్నారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో ఎఫర్ట్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో క్రై సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన మండల స్థాయి బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పున్నం చందర్ పాల్గొని మాట్లాడుతూ.. బాల్యవివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం 21 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న అబ్బాయిలు కానీ 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న అమ్మాయిలకు కానీ వివాహాలు జరిపించడం నిషేధం అని తెలియజేశారు. పిల్లలందరికీ జీవించే, రక్షణ పొందే, అభివృద్ధి చెందే, భాగస్వామ్య హక్కులు ఉన్నాయని ఈ హక్కులలో దేనికి కూడా భంగం కలగకుండా పిల్లల యొక్క మనుగడ, అభివృద్ధి, వారి యొక్క సామర్థ్యాన్ని వినియోగించుకునేలా అన్ని వ్యవస్థలు పనిచేయాలని తెలియజేశారు. మండలంలో ఎక్కడైనా బాల కార్మికులను గుర్తించినా, బాల్యావివాహాలు జరుగుతున్నట్లు తెలిసినా చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 గాని పోలీస్ హెల్ప్ లైన్ 100 కానీ సమాచారం ఇవ్వాలని అన్నారు. పిల్లల హక్కుల కొరకు కృషి చేస్తున్న ఎఫర్ట్ సంస్థ ను అభినందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మండల నోడల్ ఆఫీసర్ పుల్లయ్య మాట్లాడుతూ విద్య అనేది పిల్లల యొక్క ప్రాథమిక హక్కు అని, విద్య అనేది ఏర్పరచుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ఆటంకాలు లేకుండా భవిష్యత్తు బంగారు మయం చేసుకునే అవకాశం ఉంటుందని అలాకాకుండా చిన్న వయసులోనే బాల కార్మికులుగా మారినట్లయితే వారి యొక్క జీవితం దుర్భరమైతుందని అన్నారు. ఇలాంటి బాల కార్మికులను ఎవరైనా పనిలో పెట్టుకోవడం నేరమని, అలాంటి పరిస్థితుల్లో ఎవరైనా పిల్లలు ఉన్నట్లు గ్రహించితే సంబంధిత శాఖల వారికి తెలియజేసినట్లయితే తగు చర్యలు తీసుకొని ఆ పిల్లలు మరల విద్యను పొందే అవకాశాన్ని కల్పిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ స్రవంతి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిగినట్లయితే ఆ పిల్లలు శారీరకంగా, మానసికంగా గృహ మరియు లైంగిక కార్యకలాపాలలో బలవంతంగా నెట్టివేయబడతారని, తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురవుతారని అంతేకాకుండా బాలవధువులకు జన్మించిన పిల్లలలో తరచుగా పుట్టుకతో మరణం లేదా తీవ్రమైన శారీరక మరియు మానసిక వైకల్యాలు లేదా ఇతర అనారోగ్య సమస్యలు కలుగుతాయని ఇవే కాకుండా బాల్య వివాహాలు బాలికల యొక్క విద్య, సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధిని నిలిపివేస్తాయని తెలియజేశారు. ఈ సందర్భంగా బాల కార్మికులు బాల్యవివాహాలపై సంస్థ వారు ప్రచురించిన కరపత్రాలను అధికారులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ నరేందర్, ఎఫర్ట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేష్, ప్రాజెక్టు సిబ్బంది, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కమ్యూనిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్'లో నివాసముండే శ్రీకాకులం వాసి నాగరాజు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యువత నాయకులు ప్రవీణ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం ఏడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో అండగా నిలిచిన యువ నేతకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శేఖర్, శ్రీను, కిరణ్, ప్రవీణ్, గున్న రావు, రామారావు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## హిందుత్వవాదమే ఊపిరిగా..

# పార్లమెంట్ బరిలో సుభాష్ రాథోడ్

### ఎంపీ పోటీకి సై అంటున్న సుభాష్ రాథోడ్

### ధర్మరక్షణ కోసం కేసులు అయినా కూడా వెనుకాడని నైజం సుభాష్ రాథోడ్ సొంతం

### హిందుత్వ వాదులు మద్దతిస్తే ప్రత్యార్థులకు గట్టి పోటీ

### నాడు సర్పంచ్ గా ప్రజాసేవ..

### హిందుత్వ వాదుల నుండి సుభాష్ రాథోడ్'కు రోజురోజుకు పెరుగుతున్న మద్దతు

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:**

హిందుత్వ వాదాన్ని నమ్ముకుని నాడు ఎన్నో కేసులు అయినా కూడా వెనుకాడని నైజం సుభాష్ రాథోడ్ సొంతం. నాడు కొన ఊపిరితో ఉన్న బీజేపీ పార్టీ జెండాను మోసింది, ప్రజా సమస్యల పరిష్కారానికి నాటి బీజేపీ అగ్రనాయకత్వంతో మంచి సత్స సంబంధాలు కలిగి సమస్యలు పరిష్కరించిన వ్యక్తి సుభాష్ రాథోడ్.. హిందుత్వవాదమే ఊపిరిగా జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ సెగ్మెంట్ నుండి ఎంపీగా పోటీ చేయడం కోసం సుభాష్ రాథోడ్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల బీజేపీ పార్టీ ప్రకటించిన ఎంపీ అభ్యర్థి నాడు భైంసా మున్సిపల్ చైర్మన్ ఎంపికలో ఎంఐఎం పార్టీ అభ్యర్థికి ఓటు వేసిన విషయం ఇప్పుడు హిందుత్వవాదుల్లో మింగుడు పడడం లేదని చర్చలు జోరందుకున్నాయి. దీంతో హిందుత్వ వాదులు సుభాష్ రాథోడ్ వైపు మొగ్గ చూపుతున్నారని చర్చలు జరుగుతున్నాయి. ఏది ఏమైనాప్పటికీ సుభాష్ రాథోడ్ బీజేపీ పార్టీ రెబల్ ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉంటారని పార్లమెంట్ పరిధిలో పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి.

స్పోర్ట్స్

## రూ. 24.75 కోట్ల ఆటగాడు... ఎన్ని వికెట్లు తీస్తాడంటే?!

ఐపీఎల్-2024 సందడి మొదలైపోయింది. పొట్టి ఫార్మాట్‌లోని మజాను అందించేందుకు ఆటగాళ్లు.. ఆస్వాదించేందుకు అభిమానులూ సిద్ధమైపోయారు. చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్- రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్‌తో శుక్రవారం (మార్చి 22) ఈవెంట్‌కు తెరలేవనుంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్, ఐపీఎల్ కామెంటేటర్ స్టీవ్ స్మిత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సహచర ఆటగాడు మిచెల్ స్టార్క్ ఐపీఎల్-2024లో కచ్చితంగా సత్తా చాటుతాడంటూ.. తాజా ఎడిషన్‌లో ఎన్ని వికెట్లు తీయగలడో అంచనా వేశాడు. కాగా వన్డే వరల్డ్‌కప్-2023లో అదరగొట్టిన మిచెల్ స్టార్క్ దాదాపు ఎనిమిదేళ్ల విరామం తర్వాత క్యాష్ రిచ్ లీగ్‌లో పునరాగమనం చేయనున్నాడు. వేలంలో భాగంగా కోల్‌కతా నైట్ రైడర్స్ అతడి కోసం పోటీ పడి ఏకంగా రూ. 24.75 కోట్లు ఖర్చు చేసింది. ఫలితంగా ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడుపోయిన ఆటగాడిగా ఈ పేస్ బౌలర్ నిలిచాడు. దీంతో మిచెల్ స్టార్క్‌పై అంచనాలు కూడా అదే స్థాయిలో పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈఎస్‌పీఎన్‌క్రిక్‌ఇన్ఫో షోలో మాట్లాడిన ఆసీస్ మాజీ సారథి స్టీవ్ స్మిత్‌కు స్టార్క్ గురించి ప్రశ్న ఎదురైంది. ఇందుకు బదులిస్తూ.. "నాకు తెలిసి అతడు కొత్త బంతితో కచ్చితంగా మ్యాజిక్ చేయగలడు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో అతడే బౌలింగ్ చేస్తాడు కాబట్టి వికెట్లు తీసే అవకాశం ఉంటుంది. ఈసారి స్టార్క్ 30 వికెట్లు తీస్తాడని అనుకుంటున్నా" అని స్మిత్ అంచనా వేశాడు. కాగా ఐపీఎల్‌లో ఒక ఎడిషన్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్గా డ్వేన్ బ్రావో, హర్షల్ పటేల్ సంయుక్త రికార్డు



సాధించారు. 2013లో సీఎస్‌కే తరఫున బ్రావో.. 2021లో ఆర్సీబీ తరఫున హర్షల్ పటేల్ 32 వికెట్లు తీశారు. 2020లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడిన సౌతాఫ్రికా స్టార్ కగిసో రబడ 30 వికెట్లతో రెండోస్థానాన్ని ఆక్రమించాడు. ఇదిలా ఉంటే కేకేఆర్ తాజా సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మార్చి 23న తమ తొలి మ్యాచ్ ఆడనుంది.

## అభిమానులకు ఆర్సీబీ క్షమాపణ.. డబ్బు తిరిగి ఇచ్చేస్తాం

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంఛైజీ తమ అభిమానులకు క్షమాపణ చెప్పింది. ఆర్సీబీ అన్‌బాక్స్ ఈవెంట్ సందర్భంగా కలిగిన అసౌకర్యానికి చింతిస్తూ డబ్బు తిరిగి చెల్లిస్తామని ప్రకటించింది. కాగా ప్రతి ఏడాది ఐపీఎల్ సీజన్ ఆరంభానికి ముందు ఆర్సీబీ అన్‌బాక్స్ ఈవెంట్ పేరిట కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మార్చి 19న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో అట్టహాసంగా ఈవెంట్ నిర్వహించింది. విరాట్ కోహ్లి సహా ఆర్సీబీ స్టార్లు, వుమెన్ ప్రీమియర్ లీగ్-2024లో చాంపియన్‌గా నిలిచిన ఆర్సీబీ మహిళా జట్టు.. ఇతర సెలబ్రిటీలు పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌లో ఆర్సీబీ తమ పేరు, లోగో మార్పులతో పాటు కొత్త జెర్సీని కూడా విడుదల చేసింది. అయితే, ఈ ఈవెంట్‌ను ఆర్సీబీ వెబ్‌సైట్, యాప్‌లో ప్రత్యక్షంగా వీక్షించాలంటే రూ. 99 చెల్లించాలని నిబంధన విధించింది. అయినప్పటికీ చాలా మంది అభిమానులు డబ్బు చెల్లించి ఈవెంట్‌ను చూసేందుకు సిద్ధమయ్యారు.



**అక్కడ ఫ్రీగా స్ట్రీమింగ్**

కానీ.. ప్రసారంలో ఇబ్బందులు తలెత్తడంతో తమ అధికారిక యూట్యూబ్ చానెల్‌లో లైవ్ స్ట్రీమింగ్ చేసింది. దీంతో డబ్బు చెల్లించిన వాళ్లు.. "ఇదేం పద్ధతి" అంటూ ఆర్సీబీ తీరుపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో క్షమాపణ కోరుతూ ఆర్సీబీ ప్రకటన విడుదల చేసింది.

**మీ డబ్బులు రీఫండ్ చేస్తాం**

"ప్రియమైన ఆర్సీబీ అభిమానులారా.. పెద్ద ఎత్తున ఈ ఈవెంట్‌కు డిమాండ్ ఏర్పడిన నేపథ్యంలో లైవ్ స్ట్రీమింగ్ విషయంలో ఇబ్బందులు తలెత్తాయి. ఫలితంగా అంతరాయం కలిగింది. అందుకే మీ డబ్బులు రీఫండ్ చేయాలని నిర్ణయించాం. ఇప్పటికే ఆ ప్రక్రియ కూడా మొదలుపెట్టేశాం. రానున్న ఏడు రోజుల్లో మీ డబ్బు మీ అకౌంట్లకు చేరుతుంది. మాతో సహకరించినందుకు ధన్యవాదాలు. తదుపరి ఇలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటాం" అని ఆర్సీబీ గురువారం తెలిపింది. కాగా ఈరోజు(మార్చి 22)న ఐపీఎల్-2024 ఎడిషన్ ఆరంభం కానున్న విషయం తెలిసిందే. చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్- రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్‌తో ఈ టోర్నీకి తెరలేవనుంది. కొత్త కెప్టెన్ రుతురాజ్‌గైక్వాడ్ సారథ్యంలో చెన్నై.. ఫాఫ్ డుప్లెసిస్ బృందంతో తలపడనుంది.

## అభిమానుల ఆశలపై నీళ్లు.. స్టేడియంలోకి ఇవేవీ తీసుకెళ్లొద్దట!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ పదిహేడో సీజన్ మరికొన్ని గంటల్లో షురూ కానుంది. ఆరంభ పోరు కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్న అభిమానుల ఆశలపై చెపాక్ స్టేడియం నిర్వాహకులు నీళ్లు చల్లారు. స్టేడియంలో మ్యాచ్ చూసేందుకు సిద్ధమవుతున్న ఫ్యాన్స్‌పై భారీ ఆంక్షలు విధించారు. కారు పార్కింగ్‌కు స్థలం లేదని తేల్చి చెప్పడమే కాకుండా.. స్టేడియానికి వచ్చేందుకు ప్రజా రవాణాను ఆశ్రయించాలని సూచించారు. బస్సులు లేదంటే బైక్‌లపై స్టేడియానికి చేరుకోవాలని ఆర్సీబీ, సీఎస్కే అభిమానులను కోరారు. అంతేకాదు హెడ్‌ఫోన్స్, బ్యాక్‌ప్యాక్స్‌తో పాటు బాటిళ్ల వంటి పలు వస్తువులకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిషేధిత వస్తువుల జాబితాలో ఏమేం ఉన్నాయంటే..?

**ఇవి తీసుకెళ్లొద్దు..**

హెల్మెట్, ఆల్కహాల్, క్యాన్లు, పవర్ బ్యాంక్స్, బాటిళ్లు, టిఫిన్లు, గొడుగులు, కుర్చీలు, స్టూళు ,, పటాకులు, పర్‌ఫ్యూమ్, బెలూన్స్, పెన్నులు, పెన్సిళ్లు, స్టేట్ బోర్డు, రేడియో, బ్యాక్‌ప్యాక్స్, హెడ్‌ఫోన్స్, ల్యాప్‌టాప్, పెంపుడు జంతువులు, సిరంజీలు, పదునైన వస్తువులు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్టేడియంలోకి వీటిని అనుతించమని చెపాక్ స్టేడియం ప్రకటన విడుదల చేసింది. అసలే నీటి కరువుతో అల్లాడుతున్న అభిమానులు ఐపీఎల్‌తో రిలాక్స్ అవుదామనుకున్నారు. కానీ, చెపాక్ స్టేడియం నిర్వాహకులు పలు వస్తువులపై నిషేధం విధించడంతో వాళ్ల ఆశలపై నీళ్లు చల్లినట్టు అయింది.

**విజయోత్సాహం ఎవరిదో..?**

ఐపీఎల్ ఆరంభ పోరులో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు టోర్నీ అమీతుమీ తేల్చుకోనున్నాయి. చెపాక్ స్టేడియంలో రాత్రి 800 గంటలకు మ్యాజ్ జరుగనుంది. రుతురాజ్ గైక్వాడ్ సారథిగా తొలి మ్యాచ్ ఆడనుండగా.. విజయంతో టోర్నీని ఆరంభించాలని ఆర్సీబీ భావిస్తోంది.

## అంతర్రాష్ట్ర చెక్ పోస్టును సందర్శించిన జిల్లా ఎస్పీ



**వాస్తవ నేస్తం,తానూర్:** మండలంలోని బెలారోడా అంతర్రాష్ట్ర చెక్ పోస్టును శుక్రవారం ఎస్పీ జానకి షర్మిల సందర్శించారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేల అక్రమం మద్యం, డబ్బు రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలని పోలీసులకు సూచించారు. అనతరం తానూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. బాధితుల ఫిర్యాదుపై స్పందించి సేవలు అందించాలని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుని కలిసిన నీలం మధు



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు ను వారి నివాసంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాఘోత్తంరెడ్డి, దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మెదక్ డిసిసి ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## వలస కూలీకి ఆర్థిక సహాయం అందజేసిన కేజీఆర్ ఆనంద్



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో పొట్ట కోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి జీవిస్తున్న బీహార్ చెందిన అజయ్ సింగ్ గత 25 సంవత్సరాలుగా బొల్లారం బీరప్ప బస్తిలో జీవనం సాగిస్తున్నారు. అతనికి ముగ్గురు ఆడపిల్లలు ఒక అబ్బాయి నిన్న సాయంత్రం గుండె నొప్పి వచ్చి మృతి చెందాడు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీజేపీ నాయకుడు కేజీఆర్ ఆనంద్ అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆ ధైర్య పడవద్దు బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం



**వాస్తవ నేస్తం,బజార్హత్నూర్:** అడవి పందుల దాడులు మండలంలోని చందు నాయక్ తండా కు చెందిన ఓ రైతు ఒక్క జొన్న పంట ధ్వంసం అయింది. చందు నాయక్ తండా కు చెందిన రాథోడ్ అనిల్ పంట చేనును అటవీ పందులు ధ్వంసం చేయడంతో రైతు కన్నీరు మున్నీరయ్యాడు. అధికారులు తన పంట చేనుకు నష్టపరిహారం చెల్లించాలని తమను ఆదుకోవాలని రైతు కోరాడు.

## కూలిన బ్రిడ్జి

**పాట్నా :** బీహార్‌లోని సుపాల్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న నాలుగులైన్ల వంతెన శుక్రవారం (మార్చి 22) ఒక్కసారిగా పేకమేడలా కుప్పకూలింది. ఈ ఘటనలో ఒకరు మృతిచెందగా.. 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. సుపాల్ జిల్లాలోని మరీచా సమీపంలో భేజాచ బకౌర్ మధ్య కోసీ నదిపై భారీ వంతెనను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. నిర్మాణంలో ఉన్న ఈ వంతెన శుక్రవారం ఉదయం 7 గంటలకు బ్రిడ్జిలోని కొంత భాగం కూలిపోయింది. అప్పటికే నిర్మాణ పనులు జరుగుతుండటంతో శిథిలాల కింద పడి 30 మందికిపైగా కార్మికులు చిక్కుకుపోయారు. కార్మికుల ఆహాకారాలతో ఆ ప్రాంతం అంతా భయంకంగా మారింది. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు, పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం

- తప్పుడు వివరాలు నమోదు చేస్తే చర్యలు తప్పవు
- ఒక్కొక్క విద్యార్థిపై ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందో తెలుసా అని ప్రశ్నించిన కలెక్టర్
- ఉన్నత పాఠశాలలో అపరిశుభ్రతపై అసహనం
- లోకేశ్వరం మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన





**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** అంగన్వాడి కేంద్రాలకు వచ్చే ఒక్కొక్క విద్యార్థికి పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ప్రతిరోజు ఎంత ఖర్చు చేస్తుందో తెలుసా అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ లోకేశ్వరంలో అంగన్వాడి సిబ్బందిని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు అంగన్వాడీ సిడిపిఓ తో పాటు సిబ్బంది సైతం సమాధానం చెప్పకపోవడంతో ఆయన అసహనం వ్యక్తం చేస్తూ విధులపై కనీస అవగాహన లేకపోతే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన లోకేశ్వరం మండలంలో సుడిగాలి పర్యటన చేసి అంతర్ జిల్లా చెక్ పోస్ట్, పోలింగ్ బూత్ లు, తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు.

**వివరాలు సక్రమంగా నమోదు చేయకుంటే చర్యలు..**

లోకేశ్వరం మండల కేంద్రంలో గల అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించగా కేవలం ఎనిమిది మంది విద్యార్థులు హాజరైనట్లు హాజరు పట్టికలో నమోదు చేసి ఉంది. గురువారం ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారని ప్రశ్నించగా 12 మంది విద్యార్థులు హాజరయ్యారని సిబ్బంది తెలిపారు. నిన్నటికి ఈరోజుకు నలుగురు విద్యార్థులు గైర్హాజరు ఎందుకయ్యారని వివరాలు సక్రమంగా నమోదు చేస్తున్నారా అని ప్రశ్నించగా నిన్న హాజరైన విద్యార్థుల ఫోటో ఉందని సిబ్బంది చెప్పడంతో ఫోటోలు చూపించాలని అన్నారు. వెంటనే ఆ కేంద్రం అంగన్వాడి కార్యకర్త తన మొబైల్ ఫోన్లో ఉన్న ఫోటోను చూపించగా కలెక్టర్ పరిశీలించి తొమ్మిది మంది విద్యార్థులు మాత్రమే హాజరైనట్లు ఫోటోలో స్పష్టంగా కనిపిస్తుందని ఇలా తప్పుడు వివరాలు ఎందుకు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేలా చర్యలు చేపట్టాలని అన్నారు.

**పాఠశాలలో అపరిశుభ్రతపై ఆగ్రహం...**

లోకేశ్వరం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్ ను పరిశీలించేందుకు వెళ్లిన కలెక్టర్ అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను గమనించి ఎన్ని రోజులకు ఒకసారి పరిసరాలను శుభ్రం చేస్తారని సిబ్బందిని ప్రశ్నించారు. గత మూడు రోజుల క్రితమే పరిసరాలను శుభ్రం చేశామని సిబ్బంది తెలపడంతో రెండు నెలల క్రితం నిర్వహించిన గణతంత్ర వేడుకల సమయంలో ఏర్పాటు చేసిన జెండాలు చెదలు పట్టి ఉన్నాయని, మూడు రోజుల క్రితం శుభ్రం చేస్తే ఇవి ఇలా ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఫోన్లో ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఆయన నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు.

**మొక్కుబడిగా తనిఖీలను చేపట్టవద్దు...**

అనంతరం పంచగుడి వద్ద ఏర్పాటుచేసిన అంతర్ జిల్లా చెక్ పోస్ట్ ను సందర్శించి వాహనాల తనిఖీలను మొక్కుబడిగా చేపట్టవద్దని సిబ్బందికి సూచించారు. చెక్ పోస్ట్ లోని సిబ్బంది ఎల్లవేళలా అలర్ట్ గా ఉండాలని, ఎన్నికలు సజావుగా ముగిసేందుకు సహకరించాలని కోరారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం కు వెళ్లి ధరణి లో భూ సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యలను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి పరిసరాలను పరిశీలించి ఆరు గ్యారెంటీ పథకాల అమలుపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. పక్కనే గల హరితహారం నర్సరీని పరిశీలించి మొక్కలు తక్కువగా ఎందుకు ఉన్నాయని ప్రశ్నించగా కోతులు ధ్వంసం చేస్తున్నాయని ఈజీఎస్ సిబ్బంది తెలిపారు. ఆయనతో పాటు బైంసా ఆర్డిఓ కోమల్ రెడ్డి, తహసిల్దార్ మోతిరాం, ఎంపీడీవో సాల్మన్ రాజ్, ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీమతి, సూపర్వైజర్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రఘునందన్ రావుని సన్మానించిన ఇంచార్జ్ పులి మామిడి రాజు



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సదాశివపేట మండల పరిధిలోని సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జ్ ల సమావేశానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరు కూడా కష్టపడి పనిచేస్తే సులువుగా విజయం సాధించవచ్చునని అన్నారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి వెళ్లి తెలియపరచాలని, కచ్చితంగా సంగారెడ్డి నియోజకవర్గం నుంచి లక్షకు పైగా ఓట్లు సాధించాలని అన్నారు. అనంతరం అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఓదెల మాణిక్ రావు, కొల్కూరి రాజశేఖర్, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ కోవూరి సంగమేశ్వర్, విష్ణువర్ధన్ రెడ్డి, కొండాపురం జగన్, తోట చంద్రశేఖర్, శేఖర్, హన్మంత్ రెడ్డి, పవన్, రాకేష్, సందీప్, ద్వారకా రవి, రవి శంకర్, బీజేపీ నాయకులు, మండల అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన మంత్రి దామోదర రాజనర్సింహ



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** మునిపల్లి మండలంలోని మన్నాన్పల్లి గ్రామ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ 7వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులుగా జరిగిన జాతర ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఈ ముగింపు పూజా కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరై శ్రీ రేణుక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి దామోదర రాజనరసింహకు ఆలయ నిర్వాహకుడు, కాంగ్రెస్ నాయకుడు కాదులూరి నరసింహ గౌడ్ కుటుంబ సభ్యులు సన్మానించారు. అంతకుముందు అమ్మవారికి సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్య వచనము, గోవుపూజ, సర్వదేవత ఆవాహిత పూజ, అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, దూపదీప నైవేద్యం, మంగళనీరాజనం, తీర్థప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్, ఎంపిటిసిలు పాండు, రాధాబాయి, మాజీ ఎంపీటీసీలు వెంకట్ రాములు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు, మనోహర్, నాయకులు వెంకట్రామిరెడ్డి, నరేందర్ గౌడ్, సంగన్న, తాటిపల్లి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అరవింద్ అరెస్ట్ అక్రమం

**హైదరాబాద్ :** ఎక్సైజ్ పాలసీ సంబంధిత మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మార్చి 21 రాత్రి అరెస్టు చేసింది. కేజ్రీవాల్ కు రక్షణ కల్పించేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించిన కొద్ది గంటల్లోనే ఈ అరెస్టు జరగడం గమనార్హం. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా 55 ఏళ్ల ఈ నేతను అరెస్టు చేయడంపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆగ్రహం వ్యక్తం చేసింది. కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ఆ పార్టీ తెలిపింది. అవసరమైతే జైలు నుంచే ప్రభుత్వాన్ని నడుపుతానన్నారు. నైతిక బాధ్యత వహిస్తూ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకోవాలని బీజేపీ డిమాండ్ చేసింది. బీజేపీకి చెందిన విపక్ష నేతలు కేజ్రీవాల్ కు మద్దతు తెలపడంతో పాటు అరెస్టును ఖండించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, నేషనలిస్ట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శరద్ పవార్, రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రదాద్ యాదవ్ నుంచి సీపీఎం పార్టీ వరకు ఇతర నేతలు ఖండించారు. ఇక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ కూడా స్పందించారు. కేజ్రీవాల్ అరెస్ట్ ను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ఇది అక్రమ అరెస్ట్ అని, ఈడీ, సిబిఐ బిజెపి చేతిలో అణచివేతకు ప్రధాన సాధనాలుగా మారాయని ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. రాజకీయ ప్రతీకారమే వారి బీజేపీ ఉద్దేశం అని కేటీఆర్ అన్నారు. అయితే కవిత అరెస్ట్ తర్వాత ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్ట్ కావడంతో దేశ రాజకీయాల్లో సంచలనంగా మారింది.

## వరంగల్‌లో టఫ్ ఫైట్

**వరంగల్ :** రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఇద్దరు బీఆర్ఎస్ నేతల జంపింగ్ తో జాతీయ పార్టీలతో పాటు బీఆర్ఎస్ లోనూ రాజకీయం ఇంట్రస్టింగ్ గా మారింది. పార్టీ మారిన నేతలతో పాటు ఇప్పటికే టికెట్ ఆశిస్తున్న లీడర్లకు మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎంపీ పసునూరి దయాకర్, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హాట్ టాపిక్ గా మారారు. ఆరూరి రమేష్ బీజేపీ గూటికి చేరితే.. ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్‌తో జత కట్టారు. ఆ ఇద్దరు లీడర్లకు జాతీయ పార్టీలు ఇచ్చిన ఆఫర్లపై రకరకాల రాజకీయ విశ్లేషణలు జరుగుతున్నాయి. బీజేపీ గూటికి చేరిన ఆరూరి రమేష్‌ను.. వరంగల్ ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దించాలని భావిస్తోంది బీజేపీ. అయితే బీజేపీలోని ఓ వర్గం ఆయనను వ్యతిరేకిస్తోంది. ఇప్పుడు రమేష్ అసంతృప్తులను ఎలా సర్దుకుపోతారో అన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీకి చెందిన సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్ గూటికి చేరడం జిల్లాలో చర్చగా మారింది. ఉద్యమకారుడైన పసునూరికి రెండుసార్లు ఎంపీగా అవకాశం ఇచ్చారు గులాబీ బాస్ కేసీఆర్. ఇప్పుడు పార్టీ అధికారం కోల్పోవడంతో సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కూడా వలస నేతలకు అతీతం కాకపోవడంతో పార్టీలో పెద్ద చర్చే జరుగుతోంది. ఇక కాంగ్రెస్‌లో చేరిన పసునూరి దయాకర్ టికెట్ విషయంలో తీవ్ర పోటీనే ఎదుర్కొంటున్నారు. ఓరుగల్లు టికెట్ ఆశిస్తున్న కాంగ్రెస్ నేతల సంఖ్య ఎక్కువే ఉంది. మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య కాంగ్రెస్ టికెట్ రేసులో ఉన్నారు. అయితే టికెట్ ఇస్తామంటేనే పసునూరి పార్టీ మారాడని ఆయన వర్గీయులు చెబుతున్నారు. టికెట్ కోసం తాటికొండ రాజయ్య తీవ్ర ప్రయత్నమే చేస్తుండటంతో.. ఓరుగల్లు కాంగ్రెస్ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్‌గా మారాయి. మరోవైపు వరంగల్ టికెట్ కోసం సీపీఐ, కాంగ్రెస్ మధ్య పంచాయతీ కొనసాగుతుంది. వరంగల్ సీటు కోసం కామ్రేడ్స్ పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ పొత్తుల్లో సీపీఐకి టికెట్ కేటాయిస్తే పసునూరి పరిస్థితి ఏంటన్న దానిపై చర్చ జరుగుతోంది. వరంగల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్, బీజేపీకి బలమైన అభ్యర్థులు లేరు. అందుకే వలస నేతలను బరిలోకి దించాలని భావిస్తున్నారు. పసునూరి, ఆరూరి రెండు జాతీయ పార్టీల నుంచి బరిలోకి దిగితే.. ఇద్దరు బీఆర్ఎస్ మాజీ నేతలతో పోటీ పడనుంది గులాబీ పార్టీ.

## సమ్మర్‌లో గృహజ్యోతి లెక్కలు మారతాయా

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. వంద రోజుల్లో పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం అని గతంలోనే తెలిపారు రేవంత్ రెడ్డి. ఆయన సీఎం అయిన తర్వాత నుంచి ఇచ్చిన హామీలను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. ప్రస్తుతం గృహజ్యోతి కింద జీరో కరెంట్ బిల్లులు వస్తున్నాయి. రేషన్ కార్డు ఉండి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడితేనే ఈ పథకానికి అర్హులు అవుతారు. అయితే జీరో బిల్లులో యూనిట్లు, బిల్లు ప్రింట్ చేసి సబ్సిడీ కింద బిల్లును మాఫీ జీరోగా చూపిస్తున్నారు.ఈ మార్గదర్శకాలపై చాలా మందికి ఇప్పటికీ అనుమానాలు ఉన్నాయి. అయితే దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారే ఈ పథకానికి అర్హులు అంటున్నారు అధికారులు.



# చీరకట్టులో తడిసిన అందాలతో.. దివి వైద్య సొగసు చూడతరమా

బిగ్‌బాస్ షోతో సూపర్ క్రేజ్ సంపాదించింది హైదరాబాదీ చిన్నది దివి వైద్య మోడల్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈ బ్యూటీ సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. మహేశ్ బాబు నటించిన మహర్షి, మెగాస్టార్ చిరంజీవి నటించిన గాడ్‌ఫాదర్ లాంటి భారీ ప్రాజెక్టుల్లో కీలక పాత్రల్లో మెరిసింది. సోషల్ మీడియాలో ఈ భామ పోస్ట్ పెట్టిందంటే చాలు నెటిజన్లకు కంటి మీద కునుకు కరువైపోతుంది. మోడ్రన్ డ్రెస్సులోనైనా, చీరకట్టులోనైనా ఇంప్రెస్ చేయాలంటే నా తర్వాతే ఎవరైనా అని చెప్పకనే చెప్పేస్తుంది. పొట్టి డెస్సులోనైనా, సంప్రదాయ చీరకట్టు లోనైనా దివి అందాల ఆరబోసిందంటే సోషల్ మీడియా షేక్ అవడం పక్కా. అందమైన బీచ్..చీరలో కాటుక కండ్ల దివి వైద్య ఒకే ఫ్రేమ్‌లో ఉంటే ఎలా ఉంటుంది. చూసేందుకు రెండు కండ్లు మాత్రం సరిపోవు. తాజాగా దివి బీచ్‌లో చిల్ అవుతూ చీరకట్టులో హొయలు పోతూ ఫొటోషూట్‌లో పాల్గొన్నది. తడిసిన అందాలతో అలల మధ్య షికారు చేస్తూ సందడి చేసింది. తాజా లుక్స్‌లో సొగసు చూడతరమా పాటను మరోసారి గుర్తు చేస్తోంది. అందానికే అసూయ పుట్టించేలా ఉన్న దివి వైద్య ఫొటోలు ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. దివి ఈ ఏడాది లంబసింగి సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. నవీన్ గాంధీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రం మార్చి 15న విడుదలైంది.





# ఎన్టీఆర్ భార్యగా శ్రుతి మరాటే

'ఆర్‌ఆర్‌ఆర్' వంటి బ్లాక్ బస్టర్ తరువాత టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్న తాజా చిత్రం 'దేవర' కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో శ్రీదేవి గారలపట్టి జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. పోర్ట్ మాఫియా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ నుంచి అదిరిపోయే గ్లింప్స్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. కాగా దేవర పార్టు 1 ముందుగా నిర్ణయించిన ప్రకారం ఏప్రిల్ 5న విడుదల కావడం లేదన్న విషయం తెలిసిందే. సైఫ్ అలీఖాన్‌కు గాయం కావడంతో ఈ మూవీ షూటింగ్‌ను కొద్దిరోజులు నిలిపివేశారు. దీంతో ఈ మూవీని దసరా కానుకగా అక్టోబర్ 10న విడుదల చేయనున్నారు. అయితే ఈ సినిమాలో జాన్వీకపూర్ కాకుండా మరో కొత్త కథనాయిక నటిస్తున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ చిత్రంతో మరాఠీ హీరోయిన్ శ్రుతి మరాటే టాలీవుడ్‌కు పరిచయం కాబోతున్నట్లు వార్తలు వచ్చాయి.

అయితే ఈ వార్తలపై శ్రుతి మరాటే తాజాగా క్లారిటీ ఇచ్చింది. ఓ మరాఠీ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇంటర్వ్యూ ఇచ్చిన శ్రుతిని యాంకర్ అడుగుతూ.. మీరు తెలుగు సినిమా చేస్తున్నట్లు తెలిసింది. దాని గురించి మాతో పంచుకోగలరా.. లేదా సీక్రెట్‌గా ఉంచుతారా అని అడిగింది. దీనికి శ్రుతి సమాధానమిస్తూ.. ఇప్పటికే సోషల్ మీడియాలో తెలిసిపోయింది. నేను దేవర సినిమాలో నటిస్తున్నానని. ఈ చిత్రంలో నేను దేవర భార్యగా నటించబోతున్నా.. దీని కోసం చాలా ఆతృతగా ఎదురుచుస్తున్నా. ఈ చిత్రం అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతుందంటూ వెల్లడించింది. ఇక మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.




# అనుష్కా శెట్టి బ్యాక్ టు రూల్

టాలీవుడ్ భామ అనుష్కా శెట్టి లాంగ్ గ్యాప్ తర్వాత మిస్ శెట్టి మిస్టర్ పొలి శెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్ డ్ టాక్ తెచ్చుకుంది. కాగా అనుష్క ప్రస్తుతం క్రిష్ దర్శకత్వంలో సోషల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న Ghaatiలో నటిస్తోంది. ముంబైలో జరిగిన అమెజాన్ ప్రైమ్ ఈవెంట్‌లో మూవీ ప్రీ లుక్ లాంఛ్ చేశారు. ఈ లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది.

తాజాగా ఈ మూవీ ప్రీ రిలీజ్ బిజినెస్‌కు సంబంధించిన అప్‌డేట్ అందరినీ షాక్‌కు గురిచేస్తోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం ఘాటి రూ.20 కోట్లు ప్రీ రిలీజ్ బిజినెస్ చేసిందట. అంటే ఈ ఫిగర్ టైర్ 2 హీరోలు అందుకునే మార్క్‌కు సమానమన్నమాట. నేరస్థురాలిగా మారిన బాధితురాలు ప్రతీకారాన్ని ఎలా తీర్చుకుందనే నేపథ్యంలో సినిమా సాగనుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తికాక ముందే ప్రీ, పోస్ట్ రిలీజ్ రైట్స్ భారీ మొత్తానికి అమ్ముడుపోయి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. Ghaati మూవీని యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వీడియోలో పోస్ట్ థియాట్రికల్ రిలీజ్ కానుంది. అరుంధతి సినిమాతో టాప్ హీరోలకు గట్టి పోటీ నిచ్చిన స్వీటీ.. ఆ తర్వాత భాగమతిగా అలరించింది. బాహుబలిలో దేవసేనగా మెరిసి టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా నిలిచింది. ఇప్పటికే బాక్సాఫీస్‌ను రూల్ చేసిన అనుష్కాశెట్టి.. గ్యాప్ తర్వాత రీ ఎంట్రీ ఇచ్చి తన స్టామినా ఏంటో చూపిస్తోంది.

# అయ్యో శ్రీలీల..

**అప్పుడేమో నెలకో సినిమా.. ఇప్పుడేమో ఇలా..**

నాలుగు నెలల కిత్రం.. టాలీవుడ్‌లో ఎక్కడ చూసిన ఆమె గురించే చర్చ. ఏ పోస్టర్ మీద చూసినా ఆమె ఫోటోనే కనిపించేంది. ఏ స్టార్ హీరో సినిమా చూసినా..అమె స్టెప్పుల గురించే మాట్లాడుకునేవారు. కట్ చేస్తే.. ఇప్పుడు ఆ హీరోయిన్ ఎక్కడా కనిపించట్లేదు. సంక్రాంతి వరకు హడావుడి చేసి.. ఇప్పుడు సైలెంట్ అయిపోయింది. ఈ పాటికే ఆ హీరోయిన్ ఎవరనేది తెలిసిపోయి ఉంటుంది కదా? మీరనకున్నట్లే ఆ బ్యూటీ శ్రీలీలను. నాలుగు నెలల్లో అర డజనుకు పైగా చిత్రాలతో అలరించిన శ్రీలీల..ఇప్పుడు సైలెంట్ అయింది. ఆమె నుంచి కొత్త సినిమాలకు సంబంధించి ఎలాంటి అప్‌డేట్స్ రావడం లేదు. ఇంతకీ శ్రీలీల ఏం చేస్తున్నట్లు? పెళ్లి సందడిలో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది శ్రీలీల. ఈ సినిమా ఫ్లాప్ అయినప్పటికీ.. శ్రీలీలకు మాత్రం మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. అయితే ఆ తర్వాత దాదాపు ఏడాది వరకు తెలుగు తెరకు దూరంగా ఉంది. ఇక రెండో సినిమా 'ధమాకా' సూపర్ హిట్ కావడం.. దానికి తన గ్లామర్, డ్యాన్స్ ప్రధాన కారణం అవ్వడంతో.. శ్రీలీల స్టార్ హీరోయిన్ల లిస్ట్‌లో చేరిపోయింది. ఆ తర్వాత వచ్చిన ప్రతి అవకాశాన్ని వదులుకోకుండా ఒప్పుకుంది. కథ, తన పాత్రతో సంబంధం లేకుండా పెద్ద బ్యానర్, బడా హీరో ఉంటే చాలు సినిమాకు ఓకే చెప్పింది. ఫలితంగా ఇప్పుడు వరుస ఫ్లాపులతో డేంజర్ జోన్‌లోకి వెళ్లింది. సంక్రాంతికి ముందు నెలకో సినిమాతో సందడి చేసింది. రామ్ 'స్కంధ', వైష్ణవ్ తేజ్ 'ఆదికేశవ', నితిన్ 'ఎక్ ట్రా ఆర్డినరీ మ్యాన్'.. ఈ సినిమాలన్నీ నెలల వ్యవధిలో ప్రేక్షకుల ముందుకు వచ్చి.. డిజాస్టర్ టాక్‌ని సంపాదించుకున్నాయి. ఆమె కీలక పాత్ర పోషించిన 'భగవంత్ కేసరి'మాత్రం హిట్ టాక్‌కి సంపాదించుకుంది. కానీ అది బాలయ్య ఖాతాలోకే వెళ్లింది. ఇక సంకా?ంత్రికి వచ్చిన 'గుంటూరు కారం'. కూడా యావరేజ్ టాక్‌ని సంపాదించుకుంది.ఆ సినిమాకు వచ్చిన ఆ కాస్త హిట్ క్రెడిట్ కూడా మహేశ్ ఖాతాలోకే వెళ్లిపోయింది. ఇప్పుడు ఈ బ్యూటీ చేతిలో ఉస్తాద్ భగత్ సింగ్ తో పాటు మరో సినిమా ఉంది. అయితే ఆ రెండు ఇప్పట్లో మొదలయ్యేలా లేవు. కొత్తగా ఏ ప్రాజెక్టులు ఒప్పుకోలేదు. ప్రస్తుతం ఖాళీ సమయం దొరకడం తో చదువుపై ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. మంచి పాత్రలు వస్తేనే సినిమా చేద్దాం అనే ఆలోచనలో శ్రీలీల ఉన్నట్లు తెలుస్తోంది.





# ఎన్టీఆర్ లుక్ అదిరిందిగా..

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'దేవర' ఈ సినిమాలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలిభాగం 2024 అక్టోబర్ 10న విడుదల కానుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి దేవర టీమ్ కొత్త ఫొటోను పంచుకుంది. దేవర సినిమా షూటింగ్ విరామ సమయంలో దిగిన ఫొటోను దేవర టీమ్ ఎక్స్ వేదికగా పంచుకుంది. ఇక ఈ ఫొటోలో ఎన్టీఆర్ నడుముపై చేతులో వేసుకొని ఠీవీగా కనిపిస్తుండగా.. అతడితో పాటు డైరెక్టర్ కొరటాల శివ, కొరియోగ్రాఫర్ రాజు సుందరం కనిపిస్తున్నారు. ఇక దేవర టీమ్ ప్రస్తుతం గోవాలో ఉన్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఒక పాట చిత్రీకరణలో భాగంగా టీమ్ అక్కడికి వెళ్లినట్లు సమాచారం. మరోవైపు ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌ను మేకర్స్ లాంచ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. మే 20 జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు ఈ సందర్భంగా ఆరోజే మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేయనున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, టామ్ షైన్ చాకో, నరైన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ కె నిర్మిస్తున్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com